RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

తెలంగాణ తల్లి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:18 MONDAY,JUNE 15,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :18 సోమవారం, జూన్ 15, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



2

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం..

- భారీ వర్షాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తాజా ఇన్‌ఫ్లో
- ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు జలాశయాల్లోకి వస్తున్నట్టు వెల్లడి
- మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపిన జలమండలి అధికారులు

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

- అలసత్వం ప్రదర్శించే అధికారులపైన కఠిన చర్యలు
- కోర్ అర్బన్ రీజియన్ లో మరింత అప్రమత్తంగా ఉండాలి
- వర్షం కారణంగా ట్రాఫిక్ జాం అయితే సహించను
- వర్షాల సమయంలో అధికారులు, పోలీసులు రోడ్ల పై ఉండాల్సిందే
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు




తెలంగాణ పత్రిక : వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. - మిగతా2లో



# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రూ.46 లక్షలతో నూతన భవనం ప్రారంభం..**
**బజార్‌హత్నూర్ రూ.39 లక్షల భవనానికి శంకుస్థాపన**
**మంత్రి జూపల్లి**

తెలంగాణ పత్రిక : జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తు భవనాన్ని మంత్రి ప్రారంభించారు.అలాగే బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో రూ.39 లక్షల - మిగతా2లో



# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

నేటినుంచి విద్యార్థుల కోసం కొత్త పథకం.. పుస్తకాలు,రాగిజావ పంపిణీ ప్రారంభం

2

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే



- మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు
- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. 2

## సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు



తెలంగాణ పత్రిక :బొగ్గు నిల్వలు మాయమైనట్లుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద సింగరేణి అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. సింగరేణి కార్మికుడి శ్రమ, చెమటని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణిపై చేస్తున్న ఆరోపణలతో తన మనసు కలచి వేసిందని.. అందుకే అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశామని వివరించారు.-మిగతా2లో



## భారతీయ నావికుల మృతి

**ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్**

- హార్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ
- అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోందని తీవ్ర విమర్శలు
- భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన
- ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్

తెలంగాణ పత్రిక : హార్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమ ర్శలు గుప్పించారు. ఈ విష యంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవ కు ఓడిలా వ్యవహ రిస్తోందని ఆయన ఆరోపిం చారు. ఈ ఘటనపై రాహుల్ -మిగతా2లో



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- పికప్ వ్యాన్ బావిలో పడి 8 మంది మృతి
- మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో ఘోర ప్రమాదం
- ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బావిలో పడిన వైనం
- ఘటనా స్థలంలో సహాయక చర్యలు
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు

2

## ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేసిన విజయ్ దేవరకొండ




- సొంతూరుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హీరో విజయ్ దేవరకొండ
- విజయ్ దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ

తెలంగాణ పత్రిక : ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ తన సొంతూరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తన 'ది దేవరకొండ ఫౌండేషన్' 2లో

# ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన

**మేక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన**

- ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మోదీ, మేక్రాన్
- దేశంలో స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరిస్తుందన్న మోదీ



2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

-మొదటి పేజీ **తరువాయి:** జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తు భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో రూ.39 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు, గ్రంథాలయ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధికారులు, ప్రజాప్రతి నిధులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి పాఠశాలలు ప్రారంభం

-మొదటి పేజీ **తరువాయి:** విద్యార్థుల రాకతో ఇన్నాళ్లూ నిశ్శబ్దంగా ఉన్న స్కూల్ ఆవరణలన్నీ మళ్లీ పిల్లల సందడితో కోలాహలంగా మారనున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు ఇప్పటికే తరగతి గదులను శుభ్రం చేయించి సర్వం సిద్ధం చేశాయి. లక్ష మందికి పైగా టీచర్లు విధుల్లోకి. రాష్ట్రంలో దాదాపు 26,000 కు పైగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలతో పాటు వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు సోమవారం నుంచి ఒకేసారి తెరుచుకోనున్నాయి. ఈ స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సుమారు 1.10 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది తమ విధులకు హాజరు కానున్నారు. నిజానికి జూన్ 12నే స్కూళ్లు తెరుచుకోవాల్సి ఉన్నప్పటికీ, ఎండల తీవ్రత దృష్ట్యా అధికారులు జూన్ 15కి వాయిదా వేశారు. ఈ మూడు రోజుల పనిదినాల నష్టాన్ని భర్తీ చేసేందుకు జూలై 11న వచ్చే రెండో శనివారం నాడు పాఠశాలలను యథావిధిగా నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. కొత్త అకడమిక్ క్యాలెండర్ పాఠశాల విద్యాశాఖ రూపొందించిన నూతన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది మొత్తం 227 పనిదినాలు ఉంటాయి. దీని ప్రకారం జూలై 31 లోపు ఫార్మేటివ్ అసెస్‌మెంట్, సెప్టెంబర్ 21 నాటికి FA-2, అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA-1) పరీక్షలు నిర్వహిస్తారు. ఇక పండుగ సెలవుల విషయానికి వస్తే, అక్టోబర్ 10 నుండి 22 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుండి 27 వరకు క్రిస్మస్ సెలవులు (మిషనరీ స్కూళ్లకు), అలాగే 2027 జనవరి 13 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఈ పూర్తి విద్యా సంవత్సరం 2027 ఏప్రిల్ 23తో ముగుస్తుంది, ఆ మరుసటి రోజు నుంచే విద్యార్థులకు మళ్లీ వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. మొదటి రోజే పుస్తకాలు, రాగిజావ పంపిణీ ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా స్కూల్ తెరిచిన మొదటి రోజే ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీనితో పాటు విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, బడికి వచ్చేలా ప్రోత్సహించే లక్ష్యంతో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని, రాగిజావ పంపిణీని కూడా ఈసారి పకడ్బందీగా అమలు చేయనున్నారు. కొత్త క్లాసులు, సరికొత్త పాఠాలతో ప్రారంభం కానున్న ఈ విద్యా ప్రయాణం కోసం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

-మొదటి పేజీ **తరువాయి:** ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్ మరియు మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీ-సర్-మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను 'ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్' కలిగి ఉంది. అంతకుముందు, నీస్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని మోదీ, మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్‌లో సంస్కరణల వేగం తగ్గబోదని స్పష్టం చేశారు. దేశంలోని స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరణకు సిద్ధంగా ఉందన్నారు. గత 11-12 ఏళ్లలో బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించుకున్నామని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ప్రపంచ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేసేందుకు తమతో కలిసి పనిచేయాలని ప్రపంచ ఆవిష్కర్తలను ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకావడం ఫ్రాన్స్‌కు ఎంతో గౌరవకారణమని అధ్యక్షుడు మేక్రాన్ అన్నారు. భారత నేతగా 12 ఏళు పూర్తి చేసుకున్నందుకు మోదీని అభినందించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ పాత్రను ఆయన ప్రశంసించారు. అధ్యక్షుడు మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ శనివారం ఫ్రాన్స్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ముందు మోదీ పలువురు ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటల్ అధిపతులతో కూడా సమావేశమయ్యారు.

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం..

-మొదటి పేజీ **తరువాయి:** హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరగడంతో అధికారులు మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ జలమండలి (ఎవీఔోూదీ) అధికారులు ఎప్పటికప్పుడు నీటి మట్టాలను, ఇన్‌ఫ్లోను నిశితంగా గమనిస్తున్నారు. ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి అందిన సమాచారం ప్రకారం.. జలాశయాల్లోకి సుమారు 800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఖీూ) 1,790 అడుగులు కాగా, ప్రస్తుతం 1,784.30 అడుగుల వద్ద నీరు ఉంది. అదేవిధంగా, హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.50 అడుగులు కాగా, ప్రస్తుతం 1,760.60 అడుగుల వద్ద కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, పోలీస్, హైడ్రా (న్‌ణ=ూూూ) విభాగాలను అప్రమత్తం చేశారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ రుతుపవనాల సీజన్‌లో జలాశయాలకు ఇదే మొదటి చెప్పుకోదగ్గ వరద ప్రవాహం. ప్రస్తుతానికి గేట్లు తెరిచేంత ప్రమాదం లేదని, ఒకవేళ పరిస్థితిని బట్టి గేట్లు ఎత్తివేయాల్సి వస్తే ఆ సమాచారాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

-మొదటి పేజీ **తరువాయి:** రాష్ట్రంలో వర్షాకాల పరిస్థితులు, వరద ముప్పు, పట్టణాలు, గ్రామాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బీ, జలమండలి వంటి విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొని తమ శాఖల సిద్ధతపై వివరాలు అందించారు. ఈ సమావేశంలో వరదల నివారణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, అత్యవసర సేవల సమన్వయం, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు, ఎప్పటికప్పుడు అప్రమత్తత అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్ హాజరయ్యారు. అలాగే సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేశ్ రంజన్, వికాస్‌రాజ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కూడా హాజరయ్యారు. పోలీస్ శాఖ నుంచి సజ్జనార్, రమేశ్ రెడ్డి, సుమతి వంటి పోలీస్ కమిషనర్లు పాల్గొన్నారు. అలాగే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు

-మొదటి పేజీ **తరువాయి:** బొగ్గు నిల్వలు మాయమైనట్లుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద సింగరేణి అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఆదివారం)ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. సింగరేణి కార్మికుడి శ్రమ, చెమటని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిపై చేస్తున్న ఆరోపణలతో తన మనసు కలచి వేసిందని.. అందుకే అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశామని వివరించారు. మీ రాజకీయాల కోసం, స్వార్థం కోసం తెలంగాణ భవిష్యత్తు అయిన సింగరేణిని అపహాస్యం చేయొద్దని హితవు పలికారు. బొగ్గును వెలికి తీసిన తర్వాత గ్రేడ్‌ల వారీగా స్టాక్ పెడతామని వివరించారు. నిల్వలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని వివరించారు. బొగ్గు తరలించే వాహనాలకు జీపీఎస్ సైతం ఉంటుందని స్పష్టం చేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కూడా ఉంటుందని చెప్పుకొచ్చారు. కిలో బొగ్గు బయటకు వెళ్లే అవకాశం లేదని తేల్చిచెప్పారు. అసలైన ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోంది: మల్లు భట్టి విక్రమార్క ఎస్ఐఆర్‌ను అడ్డంపెట్టుకొని అసలైన ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోందని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఓటు లేకపోతే పౌరసత్వానికి ప్రమాదం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇవాళ మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావ్, ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్‌కి మద్దతు తెలిపే వారిని ఏఐ టెక్నాలజీతో లిస్టు ఔట్ చేస్తున్నారని.. వారందరిని హోల్డ్‌లో పెడుతున్నారని తెలిపారు. బీజేపీ నేతలు చాలా ప్లాన్డ్‌గా ఓట్ల తొలగిస్తున్నారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అయ్యే సమయంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని.. కానీ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఓటర్ల మ్యాపింగ్ కాలేదని 80 వేల మందిని అన్ మ్యాపింగ్ చేశారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**సింగరేణిపై కొంతమంది అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు: మంత్రి శ్రీధర్ బాబు**

నిరంతరం సింగరేణిపై కొంతమంది అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహించారు. పదే పదే అసత్యాలతో నాటి తప్పులను కప్పి పుచ్చుకోలేరని అన్నారు. సింగరేణిని కాపాడేది కేవలం కాంగ్రెస్ మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# భారతీయ నావికుల మృతి

-మొదటి పేజీ **తరువాయి:** హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. "అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. "అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు" అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలి" అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం "ఇది సమర్థనీయం కాదు" అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారింది.

# ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేసిన విజయ్ దేవరకొండ

-మొదటి పేజీ **తరువాయి:** ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ తన సొంతూరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తన 'ది దేవరకొండ ఫౌండేషన్' ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్‌లోని 45 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 180 మంది ప్రతిభావం తులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేశారు. 9, 10వ తరగతుల్లో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొం డతో పాటు ఆయన అర్ధాంగి, నటి రష్మిక మందన్న, తల్లి మాధవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా విద్యాధికారి రమేష్ తదితరులు హాజరయ్యారు. ఇటీవల తన వివాహం అనంతరం సొంత గ్రామమై న తుమ్మన్‌పేటలో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో విజ య్ ఈ హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై సర్వత్రా ప్రశంసలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మె ల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "ఎంత ఎత్తుకు ఎదిగి నా విజయ్ దేవరకొండ తన సొంత ఊరును మర్చి పోకపోవడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం. ఈ కార్యక్ర మాన్ని ఏటా కొనసాగిస్తామని చెప్పడం సంతోషక రం" అని అన్నారు. విజయ్ ఇండస్ట్రీలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. రష్మిక మందన్న మాట్లాడుతూ, "ది దేవరకొండ ఫౌండేషన్ ద్వారా మంచి పని చేయాలనుకున్నప్పుడు, మొదట మామయ్య పుట్టిన ఊరి నుంచే ప్రారంభించాలని నిర్ణయించుకున్నాం. మీరంతా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా చేశారు. జీవితంలో గెలుపోటములు సహజం, కానీ నిరంతర ం నేర్చుకుంటూ ముందుకు సాగాలి. తల్లిదండ్రుల ను, గురువులను గౌరవించి గొప్ప స్థాయికి ఎదగా లి" అని విద్యార్థులకు సూచించారు. విజయ్ దేవర కొండ తల్లి మాధవి మాట్లాడుతూ, "పిల్లల ఫీజులు చెల్లించడం ఎంత కష్టమో మాకు తెలుసు. పిల్లలు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకోవాలి. అదే సమయంలో, తల్లిదండ్రులు కూడా పిల్లల కలలను నిజం చేసేందుకు ప్రోత్సహించాలి. డ్యూటీ, డిసిప్లె యిన్, డివోషన్, డెడికేషన్, డిటెర్మినేషన్ అనే ఐదు 'డి'లు పాటిస్తే జీవితంలో విజయం తథ్యం" అని పేర్కొన్నారు. అనంతరం విజయ్ దేవరకొండ మాట్లా డుతూ.. "మీ విజయాన్ని సెలబ్రేట్ చేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం. మార్కుల కన్నా, వాటిని సాధించడానికి మీరు పడిన శ్రమ, ఏకాగ్రత చాలా గొప్పవి. జీవితంలో ఫోకస్, క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. నేను, రష్మిక మా స్టూడెంట్ లైఫ్‌లో ర్యాంకర్స్ కాదు. కానీ మీ విజయాన్ని చూసి గర్వపడుతున్నాం. ఈసారి ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. ఈ ఘనత ఉపాధ్యాయులదే" అని అన్నారు. "మా తల్లిదండ్రులు ఈ ఊరితో పెంచుకున్న అనుబంధం వల్లే నేను ఈ కార్యక్రమం చేయగలుగుతున్నాను. ఇప్పుడు అచ్చంపేటలో ప్రారంభించాం. భవిష్యత్తులో నాగర్‌కర్నూల్ జిల్లా, ఆ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించాలనేది నా కల. ఈ ఉపకార వేతనాలు నిజమైన అర్హులకు మాత్రమే చేరేలా చూడాలని విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కోరుతున్నాను. ఇది దుర్వినియోగం అయితే నేను చాలా బాధపడతా" అని స్పష్టం చేశారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్న విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడించింది రేవంత్ రెడ్డే

-మొదటి పేజీ **తరువాయి:** ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం...

-మొదటి పేజీ **తరువాయి:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. షోలాపూర్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మృతులంతా పండరీపూర్ తాలూకా రంజని గ్రామానికి చెందిన సాగర్ చౌగులే కుటుంబ సభ్యులు, బంధువులుగా గుర్తించారు. వీరంతా మాల్వాడ్‌లోని ఆలయంలో దర్శనం పూర్తిచేసుకుని తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా మాల్వాడ్-పండరీపూర్ మార్గంలో ఈ విషాదం జరిగింది. తాండూల్వాడి సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన బావికి ఎలాంటి రక్షణ గోడ లేకపోవడమే ఇంతటి ఘోరానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎన్‌సీపీ (శరద్ పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యవేక్షక మంత్రి జయకుమార్ గోర్ మాట్లాడుతూ.. బావికి రక్షణ గోడ లేకపోవడంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ --టి&ఎస్ గ్రేడ్-డి పోస్ట్ ల భర్తీ







**-అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 14

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ --టిడఎస్ గ్రేడ్-డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీడ పిజి జూనియర్ కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ --టిడఎస్ గ్రేడ్-డి '17' ఖాళీ కు గాను అర్హులయిన '695' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '642' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ ౘ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీడ పిజి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ ౘ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) ఈఈ ౘ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్స్ ఎస్డి.షాకిర్ మొహినుద్దీన్,ఎండి.హాషిం పాషా, సింగరేణి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్యా రాణి, డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.మంజుల ఇతర అధికారులు, విజిలెన్స్ ౘ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదానం చేయడం అభినందనీయం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 14

అన్నపూర్ణ మాత సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని కౌన్సిలర్ మూలస్తం లావణ్య తెలిపారు. జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాదాపు 200 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో అనంతల సతీష్ కుమార్,హరీష్,మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో గూడ అంజిరెడ్డి తండ్రి సంవత్సరికం.. ఘన నివాళులు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన గూడ అంజిరెడ్డి తండ్రి గారి సంవత్సరిక కార్యక్రమం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి అందించిన ప్రేమాభిమానాలు, విలువలు, మార్గదర్శకాలు ఎప్పటికీ తమకు స్ఫూర్తిగా నిలుస్తాయని గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం, చేసిన సేవలు, గ్రామ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.గ్రామ పెద్దలు, బంధువులు మాట్లాడుతూ ఆయన మంచితనం, సహాయ సహకారాలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సంవత్సరిక కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని గూడ అంజిరెడ్డి తండ్రి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 14

జూన్ 15 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఆటో డ్రైవర్ నిజాయితీ.. ప్రయాణికుడి బ్యాగును తిరిగి అందించిన ఆటో యూనియన్ సభ్యులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక

నిజాయితీకి మారుపేరుగా నిలిచారు ఓ ఆటో డ్రైవర్. ప్రయాణికులు ఆటోలో మర్చిపోయిన బ్యాగును గుర్తించి, అందులో ఉన్న విలువైన వస్తువులను భద్రంగా తిరిగి అందించారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. అయ్యప్ప టెంపుల్ సేవా సమితి అధ్యక్షులు కపిలవాయి మహేష్ చారి ఆధ్వర్యంలో ఆలయం వద్ద పనులు చేయించేందుకు బీహార్ రాష్ట్రం నుంచి కొంతమంది కార్మికులు వచ్చారు. వారు కొత్త బస్టాండ్‌లో దిగిన అనంతరం రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్‌కు చెందిన ఆటోలో ఎక్కి అయ్యప్ప టెంపుల్ వద్దకు వెళ్లారు. అయితే వారు దిగిపోయిన తర్వాత తమ వెంట తెచ్చుకున్న బ్యాగును ఆటోలోనే మర్చిపోయారు.ఈ విషయాన్ని గమనించిన అయ్యప్ప టెంపుల్ సేవా సమితి అధ్యక్షులు మహేష్ చారి వెంటనే ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ సమాచారం అందించారు. స్పందించిన మహబూబ్ అలీ వెంటనే రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ సభ్యులకు సమాచారం అందించగా, యూనియన్ కోశాధికారి అఖిల్ స్పందించి ఆ బ్యాగు తన ఆటోలోనే ఉందని తెలియజేశారు. అనంతరం బ్యాగు విషయాన్ని మహేష్ చారి తెలియజేయడంతో, బ్యాగు యజమానులను పిలిపించి



వారికి సురక్షితంగా అందజేశారు. ఆ బ్యాగులో కొంత నగదు, ఆధార్ కార్డు, బట్టలు, ఇతర విలువైన పత్రాలు ఉన్నాయి.ఈ సందర్భంగా మహేష్ చారి, ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, యూనియన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల వస్తువులను భద్రంగా తిరిగి అందించిన ఆటో డ్రైవర్ అఖిల్ గారి నిజాయితీని అభినందించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, మహేష్ చారి ప్రజలకు సూచిస్తూ.. ప్రయాణ సమయంలో తమ వస్తువుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఆటో దిగే ముందు తమ సామాన్లను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. వస్తువులు మర్చిపోతే ఇతర ప్రయాణికులు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, అషు, అఖిల్, వెంకటేష్, ఉస్మాన్, చందు, చౌకత్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్బంగా 3వ సారి రక్త దానం చేసిన వైద్య విద్యార్థి రిషిత్ రెడ్డి

రాయికల్ మండల జూన్ 14(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన వైద్య విద్యార్థి కన్నవేణి రిషిత్ రెడ్డి ఎంబిబిఎస్ 3వ సంవత్సరం మెడికల్ కాలేజీ సిద్దిపేటలో చదువుతున్నాడు అందరికీ ఆదర్శంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నెలవెల్లి బ్లడ్ బ్యాంక్ జగిత్యాల లో రక్తాన్ని దానం చేశాడు. ఈ సందర్భంగా రిషిత్ రెడ్డి మాట్లాడుతూ... "ఒక వైద్య విద్యార్థిగా రక్తం కొరత వల్ల రోగులు పడే ఇబ్బందులను నేను నిత్యం గమనిస్తూ ఉంటాను. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. యువత అంతా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకొని, క్రమం తప్పకుండా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని రిషిత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మనిషిని మనిషిని కలిపే మానవతా బంధమే రక్తదానం

**-గర్భిణి కి సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గౌతమి (28) గర్భిణీకి ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఎల్లారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోష్కె నాగరాజు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 12



కోట్ల యూనిట్ల రక్తం ప్రపంచవ్యాప్తంగా రక్తదాతలు అందజేస్తున్నారని,ప్రతిరోజు 3 లక్షల 20వేల యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని, తల సేమియా బాధిత చిన్నారులకు 15 రోజులకు వారి జీవితాంతం అవసరమవుతుందని, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేరని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చే రక్త దాతలు లేకపోతే ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరగాలని అన్నారు. రెడ్ క్రాస్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ల సంయుక్త ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.రక్తదాత గోష్కె నాగరాజుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమయ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటిసి తిరుమల గౌడ్ కు పోచమ్మ తల్లి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన మాదిగ కుల పెద్దలు

కామారెడ్డి,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని మాదిగ కుల పెద్దలు శ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ 15వ వార్షికోత్సవ వేడుకలకు మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్ కు మాదిగ కుల సంఘ పెద్ద మనుషులు ఆహ్వాన పత్రిక ను ఆదివారం అందజేశారు.దానికి మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ స్పందించి ఆహ్వాన మేరకు వస్తానని వారికి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ,రాజనర్సు, కోశాధికారి, సుదర్శన్, సభ్యులు రాజు, బలయ్య,నర్సింలు, భిక్షపతి, బొలేశ్వర్, లు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ పై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-మాచారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు షేక్ అజీజ్

కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న మహోన్నత నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పై కొందరు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న అసత్య ప్రచారాలను, తప్పుడు వాయిస్ రికార్డులను సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వారికి తగదు అని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు షేక్ అజిత్ అన్నారు

**నిజమైన ప్రజా నాయకుడు షబ్బీర్ అలీ**

నిరంతర ప్రజా సేవపార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి సుఖదుఃఖాలలో భాగస్వామి అయిన గొప్ప మనసున్న నాయకుడు ఆయన. కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎందరో పేదలకు ఆయన అందించిన సేవలు మరువలేనివి. కరోనా కష్టకాలంలో అండగా: ప్రపంచమంతా భయంతో వణికిపోయిన కరోనా విపత్కర పరిస్థితుల్లో, ప్రాణాలకు తెగించి ప్రజల కోసం ఆక్సిజన్ సిలిండర్లను, నిత్యవసర సరుకులను పంపిణీ చేసి వేలాది కుటుంబాలను ఆదుకున్న మానవతావాది షబ్బీర్ అలీ ఆయన పెరుగుతున్న ప్రజాదరణను, రాజకీయంగా ఎదుర్కొనలేకనే కొందరు కుట్రపూరితంగా ఫేక్ వాయిస్ రికార్డులను సృష్టించి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలను ప్రజలు ఎవరూ నమ్మరు. షబ్బీర్ అలీ పేరుతో చెలామణి అవుతున్న ఫేక్ వాయిస్ రికార్డుల వెనుక ఉన్న అసలు సూత్రధారులపై, పాత్రధారులపై ప్రభుత్వం మరియు పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలి. ఈ కుట్రకు కారణమైన వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. షబ్బీర్ అలీ నాయకత్వంలో మేమంతా ఎల్లప్పుడూ నడుస్తాం. ఆయనపై జరిగే ఎలాంటి తప్పుడు ప్రచారాలనైనా తిప్పికొట్టడానికి శ్రేణులంతా సిద్ధంగా ఉన్నాం.

# యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆశ్రమ ప్రారంభ ఆహ్వాన పత్రిక అందజేత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక

యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆశ్రమ ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఫౌండేషన్ ఫౌండర్ శేఖర్ సేనాపతి మరియు బృంద సభ్యులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ శేఖర్ సేనాపతి మాట్లాడుతూ యువచైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఆశ్రమ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. ప్రారంభోత్సవానికి మీరే ప్రధాన ముఖ్య ప్రారంభికులుగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందిస్తూ ఆ రోజు శబరికి వెళ్లే కార్యక్రమం ఉన్నందున గురువారం రోజున ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. తాను హాజరు కాలేని పరిస్థితుల్లో వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లేదా స్థానిక నాయకులు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. యువతలో సేవాభావాన్ని పెంపొందిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న యువచైతన్య దీపం ఫౌండేషన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎండి కలీం, కార్యవర్గ సభ్యులు రాజు, చంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం--సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

-రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక






రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం గ్రామంలో వేములవాడ--సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా ర్వహించారు. బొల్లారం నుంచి సిరికొండ వరకు రూ.23 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి విస్తరణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గారితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రహదారి విస్తరణ పూర్తయిన అనంతరం వేములవాడ--సిరికొండ మార్గంలో ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య అనుసంధానం పెరగడంతో పాటు వ్యాపార, వ్యవసాయ రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూంపల్లి లో నేలకు దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీయలు

-ప్రమాదంతో ప్రాణాలు పోతాయని భయపడుతున్న ప్రజలు

-అయినా పట్టించుకోని అధికారులు

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలాల మధ్యగా వెళ్లే విద్యుత్ లైన్ ప్రస్తుతం గ్రామ రైతులకు. కూలీలకు. పశువులకు ప్రాణహానిగా మారాయి. పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు సాధారణ ఎత్తులో కాకుండా కేవలం నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తులోనే వేలాడుతూ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోఅని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతులు ప్రతిరోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పొలాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వ్యవసాయ భూముల మీదిగా వెళ్లే విద్యుత్ తీగలు కిందికి వంగిపోవడంతో ప్రస్తుతం అవి మనుషుల ఎత్తుకు సమీపంగా మారాయని రైతులు చెప్తున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాల్లో తిరిగే రైతులు కూలీలు మాత్రమే కాకుండా పశువులను మేపడానికి వెళ్లే గ్రామస్తులు కూడా తీవ్ర భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు ముఖ్యంగా గేదెలు మేకలు ఎద్దులు వంటి పశువులు విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లే పరిస్థితి ఏర్పడడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతు ందోఅని ఆందోళన గ్రామమంతా నెలకొంది. గ్రామ రైతులు చెబుతున్న వివరాల ప్రకారం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది వర్షాలు పడే సమయంలో తీగలు మరింత కిందికి వంగే ప్రమాదం ఉందని. తడి నేల కారణంగా విద్యుత్ ప్రసరణ పెరిగి మనుషులు. పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు పొలాల్లో పనిచేస్తున్న సమయంలో చిన్న పొరపాటు జరిగిన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూంపల్లి గ్రామ రైతులు పలుమా ర్లు విద్యుత్ శాఖ అధికారులకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించాలని. తీగలను సరిచేయ డం లేదు స్తంభాలను బలపరచడం వంటి పనులు మాత్రం చేపట్టడం లేదని గ్రామ ప్రజలు మండిప డుతున్నారు ప్రమాదం జరిగాక స్పందించడం కాదు ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లో గడుపుతున్నారు. ట్రాక్టర్లు. వ్యవసాయ పరికరాలు గడ్డి మోసే వాహనాలు తీసుకెళ్లేటప్పుడు కూడా ఈ విద్యుత్ తీగలు తీవ్ర ఇబ్బందిగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు ఎత్తయిన వ్యవసాయ యంత్రాలు తీగలకు తగిలే ప్రమాదం ఉండడంతో ప్రతిసారి భయంతోనే పనులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ మేము పొలాలకు వెళ్లాలంటే భయపడుతున్నాం. గేదెలను మేపడానికి తీసుకెళ్లినా గుండెల్లో భయం వేస్తుంది. చిన్నపిల్లలు పొలాల దగ్గరికి వెళ్లిన ఆందోళనగా ఉంటుంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ పెద్ద ప్రమాదం జరుగుతే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? గ్రామస్తులు కూడా విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించకపోవడం బాధాకరం పేర్కొన్నారు గ్రామంలో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని. కనీసం ఇప్పుడు అయినా అధికారులు స్పందించి విద్యుత్ లైన్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు గ్రామ ప్రజలు రైతులు ప్రభుత్వాన్ని మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికా రులను వేడుకుంటూ భూంపల్లి గ్రామంలోని నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి సరైన ఎత్తుకు ఎత్తాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని. పాడైన తీగలను మార్చాలని. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి రైతులు. కూలీలు. గ్రామ ప్రజలు. పశువుల ప్రాణాలను కాపాడాలని భూంపల్లి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ప్రస్తుతం వ్యవసాయ క్షేత్రంలో నెలకొన్న ఈ పరిస్థితి చూసి ప్రజలు తీవ్ర భయాందోళనలతో జీవనం సాగిస్తు న్నారు. ప్రమాదం జరిగే ముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే గొంతుకలను అణిచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

-దుంద్రపల్లిలో గోలి సందీప్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అక్రమ కేసులు, అరెస్టుల ద్వారా అణిచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దుంద్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గోలి సందీప్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడే నాయకులు, కార్యకర్తలను గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం, అరెస్టులతో భయపెట్టే ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేయడం ఎప్పటికీ సాధ్యం కాదని, ప్రజల కోసం పోరాడే వారికి ఎల్లప్పుడూ ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి విధానాలను విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సుంకె రవిశంకర్ సూచించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల గొంతుకకు గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోయినిపల్లి మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, జంపుక ఆనంద్, ముద్దం రవి, డబ్బు తిరుపతి రెడ్డి, ఆనంద్ రెడ్డి, వెంకట్రెడ్డి, కన్నం సాగర్, మల్లరపు చందు, వంశీ, తుంటి మధు, జాగిరి రామస్వామి, వంగ రవి, షాపి తదితరులు పాల్గొన్నారు.

# ఆడియో క్లిప్ నకిలీది.. మహేశ్ గౌడ్ నాకు తమ్ముడితో సమానం

-క్రమశిక్షణ కమిటీకి షబ్బీర్ అలీ వివరణ


కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో క్లిప్‌పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి పార్టీ క్రమశిక్షణా కమిటీ పంపిన లేఖకు ఆయన ఘాటైన వివరణ ఇచ్చారు. ఆ ఆడియో క్లిప్ పూర్తిగా నకిలీదని, ఎవరో కావాలనే సృష్టించిన కల్పితమైన అంశమని ఆయన స్పష్టం చేశారు. “నాపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. క్రమశిక్షణ కమిటీ ఈ విషయమై నన్ను వివరణ కోరడానికి ముందే.. నాపై జరుగుతున్న దుష్ప్రచారంపై నేను పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయించాను” అని వెల్లడించారు. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమాజంలో, పార్టీలో తనకున్న ప్రతిష్ట ను దెబ్బతీయడంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని బలహీనపరచాలనే ఒక పక్కా ప్రణాళికతోనే కొంద రు ఈ తరహా కుట్రలకు తెరలేపారని షబ్బీర్ అలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారా లను పార్టీ శ్రేణులు నమ్మవద్దని, కుట్రదారుల వెనుక ఉన్న అసలు సూత్రధారులను త్వరలోనే బయట పెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ నాకు సోదరుడు లాంటి వాడని అన్నారు. ‘ఎక్కడా మహేశ్ గౌడ్ గురించి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. మా ఇద్దరి మధ్య దూరం పెంచేందుకు కుట్ర జరుగుతోంది. 45 ఏళ్లుగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి వాటికోసం పనిచేస్తున్నాను అన్నారు.

# కొండాపూర్ వాసికిజర్నలిజం సేవలకు గౌరవ డాక్టరేట్

కామారెడ్డి , జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, సామాజిక సేవకుడు డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. జర్నలిజం రంగంలో విశిష్ట సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేశారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఫరీదాబాద్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, సామాజిక సేవకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు జాతీయ పురస్కారంతో పాటు గౌరవ డాక్టరేట్‌ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. జర్నలిజం రంగంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సామాజిక చైతన్య కార్యక్రమాలను ప్రోత్సహించడం, ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందించడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో పలు ప్రముఖ దినపత్రికల్లో విలేకరిగా సేవలందించిన ఆయన ప్రస్తుతం సొంత పత్రికను నిర్వహిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. బాధాకరమంటూ ట్వీట్ అలాగే బీసీ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ యువత అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు, పేదలకు సహాయ సహకారాలు చేస్తామన్నారు.

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి లేకుంటే ఉద్యమమే!





-పాఠశాలల కుదింపు ఆలోచనలు విరమించుకోవాలి.
-ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.
-టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 14

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా విస్తృత కమిటీ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్ అధ్యక్షతన కొత్తగూడెం లోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ నందు జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలుగా కుదించాలనే ఆలోచన విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, మొదటి దశలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశపెట్టి, తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని, నూతన ఆవాసాలు పెరిగినందున పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు తొలగిపోతాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లోపాలు. వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15% బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవ విడత బడ్జెట్ లో కూడా 8.22% దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా ఆఫీస్ బేరర్లు ఎం రాజయ్య , ఎస్ వెంకటేశ్వర్లు, హథీరాం, తావుర్య, రాము, పద్మారాణి, ఆర్.రమేశ్ కుమార్ ,గంగాధర్, డి.దాసు, ఎం సత్యనారాయణ షేక్ పాషా ,మంగీలాల్, సత్యశ్రీ ,జానకి,జయాబయి, యశోద, రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. బి.మురళీమోహన్, ఎం వెంకటేశ్వర్లు.

# బిడ్డ ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రమేనా

-పిట్ నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డెకితే వెంటనే సిజ్ చేయాలి
-ఏఐఎస్.బి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఉమ్మడి జిల్లాలోని వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు మూత పడగా ప్రైవేట్ స్కూల్ బస్సులు ఎక్కడికక్కడే ఉండిపోయాయి,మరి కొన్ని శుభాకార్యలకు,విహారాయత్రాలకు ప్రైవేట్ స్కూల్ బస్సులనూ అద్దెలకు ఇవ్వడంతో తాజాగా అవి కూడా పిట్నెస్ సమస్యలకు తలెత్తాయని ఏ ఐ ఎస్ బి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేల 15 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఆర్టిఏ అధికారులు రోడ్డుపైకి అనుమతించాలి,చాలా రోజులగా కొన్ని బస్సులనూ నడపకపోవడంతో ప్రమాదలకు గురయ్యే అవకాశం ఉందని ఆ



యన అన్నారు.ఇకపై ప్రైవెట్ స్కూల్ కు చెందిన అర్హత సామర్థ్యం, డొక్కు బస్సులు 15 సంవత్స రాలు దాటి ఉన్న బస్సులు రోడ్డెకితే ఆర్టిఏ అధికారులు వెంటనే ఆ బస్సులనూ సిజ్ చేయాలనీ ఆయన పేర్కొన్నారు.ఇంకో రెండు రోజులల్లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆర్టిఏరవాణా శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్,కళాశాలల యాజమాన్యలతో బస్సుల పిట్నెస్ తప్పనిసారి వెంటనే చేయుంచుకొవాలని అవగహన కల్పించాలని ఆయన అధికారులను కోరారు లేని యెడల ఆ బస్సులను వెంటనే సిజ్ చేయాలని ఆయన ఆర్టిఏ అధికారులు కోరారు..ఈ నిబంధనలు తప్పనిసరి ప్రైవెట్ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయించడంతో పాటు నాలుగు వైపుల స్కూల్ పేరు ఫోన్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలి.డ్రైవర్ కు ఐదు ఏళ్ల సీనియర్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా అధికారులకు తీయలియజేయాలి.బస్సు క్లినర్లు కొత్త వ్యక్తులు స్కూల్ బస్సులను నడుపారాదు.బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఏయిడ్ బాక్స్ తో పాటు శానిటైజర్ అందుబాటులో ఉంచాలి.బస్సులో డ్రైవర్ కు కనపడేలా ఇరువైపులా అద్దాలు,ఎమర్జెన్సీ డోర్ ఉంచాలి.బస్సుల డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో హేల్త్ ధ్రువీకరణ పత్రాన్ని అందించాలి.అగ్ని ప్రమాదాలు సంబావించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైర్ ఎక్సిటింగ్ విషర్ లు ఉంచాలి లేని యెడల ఆ ప్రైవెట్ స్కూల్ బస్సులనూ వెంటనే ఆర్ టి ఏ అధికారులు సిజ్ చేయాలని ఆయన కోరారు.

# అనంతపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి ఘన సన్మానం

-పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య - లక్ష్మణ్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.దుబాయ్‌లో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే దుబాయ్ చేరుకుని అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించడం, మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పడం, మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడానికి ఎంబసీ అధికారులతో సమన్వయం చేయడం వంటి చర్యలు చేపట్టారని తెలిపారు. బాధలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ నిజమైన ప్రజానాయకుడిగా తన బాధ్యతను నిర్వర్తించారని కొనియా డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో వెంట ఉండే నాయకత్వమే అసలైన నాయకత్వమని, మేడిపల్లి సత్యం చూపిన మానవ త్వం, సేవాభావం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో అనంతపల్లి గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య - లక్ష్మణ్, ఉపసర్పంచ్ గోడిశేలా తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అలువల ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఉమెంతుల లక్ష్మారెడ్డి, నేరెళ్ల మునేందర్, గంగినేని కరుణాకర్, జాగిరి రమేష్, ఏముండ్ల రమేష్, తోడేటి చంటి, జాగిరి వెంకటేష్, గంగాధర కమలాకర్, కన్నం సుదర్శన్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడానికి ఎంబసీ అధికారులతో సమన్వయం చేయడం వంటి చర్యలు చేపట్టారని తెలిపారు. బాధలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ నిజమైన ప్రజానాయకుడిగా తన బాధ్యతను నిర్వర్తించారని



కొనియాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో వెంట ఉండే నాయకత్వమే అసలైన నాయకత్వమని, మేడిపల్లి సత్యం చూపిన మానవత్వం, సేవాభావం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపల్లి గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య - లక్ష్మణ్, ఉపసర్పంచ్ గోడిశేలా తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అలువల ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఉమెంతుల లక్ష్మారెడ్డి, నేరెళ్ల మునేందర్, గంగినేని కరుణాకర్, జాగిరి రమేష్, ఏముండ్ల రమేష్, తోడేటి చంటి, జాగిరి వెంకటేష్, గంగాధర కమలాకర్, కన్నం సుదర్శన్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వల్ప భూకంపం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్14

శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారుజామున సుమారు 2.26 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించింది. గాఢ నిద్రలో ఉన్న ప్రజలు ఈ హఠాత్ పరిణామానికి తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని మంచాలు, వస్తువులు, వంటగదిలోని పాత్రలు ఒక్కసారిగా కదలడంతో ప్రజలు ఏం జరుగుతుందో తెలియక గందరగోళానికి గురయ్యారు. జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం (ఎన్ సి ఎస్) అందించిన అధికారిక వివరాల ప్రకారం ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.8గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రికి వాయువ్య దిశగా సుమారు 111 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. భూగర్భంలో సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఈ కదలికలు చోటుచేసుకున్నాయని అధికారులు వెల్లడించారు. తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ ప్రకంపనలు మాత్రం చాలా స్పష్టంగా అనిపించాయి. రోడ్లపైనే గడిపిన స్థానికులు అర్ధరాత్రి వేళ ఇళ్లు కదలడంతో భయపడిపోయిన జనం ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొత్తగూడెం పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లోని ప్రజలు కూడా ఇళ్లను వదిలి వీధుల్లోకి వచ్చేసారు. మళ్లీ ఏమైనా పెద్ద ప్రకంపనలు వస్తాయేమోనన్న ఆందోళనతో చాలా మంది ప్రజలు తెల్లవార్లూ రోడ్లపైనే జాగారం చేస్తూ గడిపారు. ఈ హఠాత్ పరిణామం స్థానికులను కాసేపు తీవ్ర భయాందోళనల్లో ముంచెత్తింది. తప్పిన పెద్ద ప్రమాదం సురక్షితంగా జనం అయితే ఈ స్వల్ప భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ జరిగినట్లు ఇప్పటివరకు ఎలాంటి నివేదికలు అందలేదు. ఎక్కడా ఇళ్లు కూలిపోవడం లేదా గోడలు పగుళ్లు ఇవ్వడం వంటి ఘటనలు జరగకపోవడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భూకంప తీవ్రత తక్కువగా ఉండటం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని నిపుణులు చెబుతున్నారు.

## ఎస్సైను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 14.

కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీనివాస్ కు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో పరిచయాలు చేసుకున్నారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ కు శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టం మనోహర్ మాట్లాడుతూ... మండల కేంద్రంలోని ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తూ న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ ఎంపీటీసీ కొట్టం మనోహర్ నరసయ్య సెట్ గుప్తా ఆనంద్ గణేష్ అఫ్జల్ గంగాధర్ రాజయ్య సాయిలు మస్తాన్ సోహెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిబిపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆదర్శవంతమైన రక్తదాన శిబిరం నిర్వహించారు. 60 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు రక్తదాన శిబిరం నిర్వాహకులు హెల్మెట్లను ప్రధానం చేశారు.సంఘం అధ్యక్షుడు ఆంకాలం నరేందర్, ఉపాధ్యక్షుడు చింతకింది వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేబిఎస్ట్బడ్ డొనేషన్ సంస్థ సహకారం అందించింది.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మాకు నీడను కల్పించండి

-వృద్ధ దంపతుల మొర

కామారెడ్డి, జూన్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల్ ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ఇరుమ లక్ష్మి-రాజయ్యవృద్ధ దంపతులకు బతుకుచిత్రం చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. అది ఇల్లు కాదు మూడు కర్రల మధ్యన కట్టిన ప్లాస్టిక్ తాటిపత్రి కాస్త గట్టిగా గాలి వీచిన ఎగిరిపోయే ఆ ప్లాస్టిక్ కవర్ కిందే ఆ వృద్ధా దంపతులు ప్రపంచ నడుస్తుంది. ఒకవైపు కడు పేదరికం.



మరోవైపు రోగాలమయమైన వృద్ధాప్యం వెంటాడుతున్న. తల దాచుకోవడానికి కనీసం ఒక చిన్న గూడు కూడా లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలి తీర్చే బడి. బడి ఆవరణను ఊడుస్తూ. వయస్సు పై పడటంతో వీరికి కూలి పన్నులు చేసే ఓపిక లేదు. వీరికి తోడుగా ఒక మనవరాలు ఉంది. ఆ పాప బాధ్యత కూడా ఈ వృద్ధులపైనే పడింది. ఆ గ్రామంలోని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనమే ఈ వృద్ధ దంపతులకు ఆకలి తీరుస్తుంది. ప్రతిరోజు ఉదయాన్నే లేచి ఆ బడి ఆవరణను ఊడుస్తూ కాలం గడుపుతున్నారు. సొంతగా ఒక చిన్న గూడు కట్టుకోవాలని ఉన్న రూపాయి తీసి రూపాయి పెట్టి సోమత వీరికి లేదు. అందుకే ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తారేమో అని వారి ఆశగా కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే ఎలాగో డబ్బులు వస్తాయి ఆ వచ్చే డబ్బులను నమ్ముకొని. ఎవరైనా పెద్దమనసున్న దాతలు ముందుకు వచ్చి ఒక్క రూపాయి అయినా సాయం చేయకపోతారా? ముందుకు వచ్చి మాకు ఒక చిన్న గది అయినా కట్టించి ఇవ్వకపోతారా. అనే ఆశ ఆ వృద్ధ దంపతులను ప్రతిక్షణం వెంటాడుతోంది ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయిస్తే ఆ డబ్బులతో ఎవరైనా పుణ్యాత్ములు ముందుకొచ్చి ఆ వచ్చే నిధులతో మాకు ఒక గది అయినా పూర్తి చేసి ఇస్తే. ఈ తాటిపత్రి నరకం నుంచి బయటపడి ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటాం అంటూ ఆ వృద్ధులు కన్నీళ్ళతో వేడుకుంటున్నారు.

# సోషల్ మీడియాలో చలామణి అవుతున్న సదరం క్యాంప్ పోస్టర్ సరైంది కాదు

-కామారెడ్డి జిల్లా డిఆర్డిఓ

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాలోసోషల్ మీడియాలో చలామణి అవుతున్న సదరం క్యాంప్ తేదీల పోస్టర్ కరెక్ట్ అది కాదని జిల్లా డి ఆర్ డి ఓస్పష్టీకరణ చేశారు. సోషల్ మీడియాలో జూన్ 14, 15, 21, 22 తేదీలలో జిల్లా ఆస్పత్రి, కామారెడ్డిలో సదరం క్యాంపులు" అని ప్రచారంలో ఉన్న పోస్టర్ అధికారికమైనది కాదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్పష్టం చేశారు. ఇది తప్పుడు సమాచారమని, ప్రజలు ఎవరూ కూడా ఇలాంటి పోస్టర్లను నమ్మి మోసపోవద్దని సూచించారు.

**అధికారిక సమాచారం ఇలా మాత్రమే అందుతుంది:**

సదరం క్యాంపుల తేదీలు, స్థలం, సమయం వివరాలను దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మాత్రమే ఎస్ఎంఎస్ ద్వారా , నేరుగా ఫోన్ కాల్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రచారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి ఆర్ డి ఓ హెచ్చరించారు. ప్రజలు అధికారిక సమాచారం కోసం మాత్రమే వేచి ఉండాలని, ఎలాంటి అనుమానాలుంటే జిల్లా డిఆర్డిఏకార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్యే సహకారంతో బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రం అందజేత



కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన బత్తుల రాజ్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించడం జరిగింది చికిత్స పొందుతున్న బత్తుల రాజ్ కుమార్ కి కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుతో మాట్లాడి బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బాధిత కుటుంబానికి 2.35 లక్షల ఎల్ వో సి మంజూరు చేయడం జరిగింది మంజూరు చేయబడ్డ ఎల్ఓసి పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేయడం జరిగింది ఎల్ఓసి మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కు బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'బాయిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

--టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపు




పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా ఈనెల 17, 19తేదీల్లో జిల్లాలో కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సంలేద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అదివారం జిల్లాకేంద్రంలోని ప్రెస్క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ... సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకు సింగరేణి భూగర్భ, ఓపెన్కాస్ట్ గనుల వద్దకు వెళ్లి కార్మికులతో కవిత నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 17న గోదవరిఖనిలో పర్యటిస్తారని తెలిపారు. అనంతరం 18న కరీంనగర్లో పర్యటించినంతరం, 19న తిరిగి మంథని, పెద్దపల్లి, ధూళికట్ట తదితర ప్రాంతాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో జెండా పండుగలను నిర్వహిస్తామన్నారు. పార్టీ ప్రకటించిన 'పాంచజన్యం'లో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. పెద్దఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు పడాల మనోజ్గౌడ్, హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్ వెంకట్, మంథని నియోజకవర్గ ఇంఛార్జీ బొల్లం బుమేష్, నాయకులు బొంకురి సుభాష్, కల్వల తిరుపతి, సీహెచ్ హనుమాండ్లు, వి వంశీ, నాగరాజు, శ్రీకాంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల రాజ్యాంగ హక్కులపై కేంద్రం దాడి చేస్తోంది: బి. ప్రసాద్

-ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే కుట్రలను తిప్పికొట్టాలి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కనీస వేతనాల సాధనకు విశాల ఉద్యమాలు చేపట్టాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిరిసిల్ల జిల్లా మూడవ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్ పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్14, తెలంగాణ పత్రిక




పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్ ఆరోపించారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సాగుభూములు, ఇండ్ల స్థలాలు, కనీస వేతనాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత వస్త్ర వ్యాపార భవన్లో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభ జిల్లా నాయకులు గురిజాల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన బి. ప్రసాద్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అన్నారు. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు ఉపాధి భద్రత కల్పించిందని, ప్రస్తుతం ఆ చట్టాన్ని బలహీనపరిచే విధంగా మార్పులు తీసుకురావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశా రు. ఎన్నికల కమిషన్ పే రుతో పౌరుల పౌరసత్వాన్ని నిర్ణయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మతా ల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సంస్కరణల చట్టం ద్వారా ఉచిత విద్యుత్కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా లేబర్ కోడ్లను తీసుకొస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మికుల పరిస్థితులు రోజురోజుకూ దయనీయంగా మారుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ వేతనాలు పెరగడం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యాంత్రీకరణ పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి, అనేక మంది వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలైన భూమిలేని కార్మికులకు ఆర్థిక సహాయం, కౌలు రైతులకు మద్దతు, మహిళలకు ఆర్థిక భరోసా, పట్టణ పేదలకు ఉపాధి విస్తరణ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభంలో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, పెద్దలింగాపూర్ గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆడెపు రజిత, జవ్వాజి విమల, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్ చంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామంచ అశోక్, సీఐటీయూ నాయకులు అన్నల్ దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ తదితరులు సౌహార్ద సందేశాలు ఇచ్చారు. మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండ రవి, మాధురి, మాధవి, సురేష్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళ వెంట కన్నీటిధారలు

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జూన్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నాన్న వదిలేసి వెళ్ళిన ఆ చేతి ముద్రలు ఆ చేతి ముద్రలు నన్ను వెంటా డుతూనే ఉన్నయ్ నాన్న వయస్సు పెరిగేకొద్దీ శరీ రం కూడా బాగా బలహీన పడిపోయింది. గదిలోనే అటూఇటూ నడవడానికి గోడ ఆసరాఅవసరమవు తోందితన చేతులు పడిన చోట గోడమీదఆముద్రలు పడుతున్నాయి. నాభార్యకు అదిచిరాకుతరచూనా తో చెబుతోందిగోడలుము రికిగాకనిపిస్తున్నాయనేది ఆమె కంప్లయింట్ఓరోజు ఆయనకుబాగాతలనొప్పి ఉండటంతో తలకు కొంత నూనెపట్టించికాసేపుమసాజ్ చేసుకున్నాడు. అవే చేతులతో గోడనుపట్టుకు ని నడిచేసరికి ఆముద్రలు మరింతస్పష్టంగాపడ్డాయి గోడ మీదనా భార్య నామీ దఅరిచింది. నేనూసహనం కోల్పోయి నాన్న మీద అరిచాను నడిచేటప్పుడు అలా గోడనుపట్టుకోకు,అ నిగట్టిగాకేకలేశాను. గాయపడ్డట్టుగా తన కళ్ళు,నావై పు అదోలాచూశాడు. నాకే సిగ్గనిపించింది. ఏంమాట్లా డాలో ఇక తెలియలేదుఆ తరువాత గోడలను పట్టు కుని నడవగా చూడలేదు నేనుఓరోజు బ్యాలెన్స్ త ప్పిపడిపోయాడు. మంచం మీద పడిపోయాడు. తరువాత కొన్నాళ్లకేకన్ను మూశాడు. నాలో అదే దో షభావనఆరోజు తను నా వైపు చూసిన చూపు న న్నువెంటాడుతూనేఉంది నన్నునేనుక్షమించు కోలేకపో తున్నాకొన్నాళ్లకు మా ఇంటికి రంగులు వేయిం చాలనినిర్ణయి ంచుకన్నాంపెయింటర్స్ వచ్చారు. తాతను బాగా ప్రేమించే నా కొడుకు నాన్న వదిలేసి వెళ్లిన ఆగోడమీ దమాత్రం కొత్త పెయిం ట్వేయకుండా అడ్డుకున్నాడు, అరిచాడు ఆ పెయింటర్స్ఇంజనీయర్లు, క్రియేటివ్ కూడామీ తాత చేతిముద్రలుచెరిగిపోకుండా చూస్తాం, వాటి చు ట్టూ సర్కిళ్లు గీసి, డిజైన్లు వేసి, ఓ ఫోటో ఫ్రేములా మార్చి ఇస్తాం సరేనా?" అనిసముదాయించారు... అలాగే చేశారుఇప్పుడు ఆ చేతి ముద్రలు మా ఇంట్లో ఓ భాగఆ డిజైన్ను మా ఇంటికొచ్చినవాళ్లు అభినందించేవాళ్లువాళ్ల కుఅసలు కథతెలియదుతెలిస్తే నన్ను ఎంత అస హ్యిం చుకునేవాళ్లోకాలం ఆగదు కదా, వేగంగాతిరు గుతూనే ఉంది నాకూ వయస్సు మీద పడింది... శరీరంనాఅదుపులోఉండటంలేదుకొన్నిసార్లునాకిప్పుడ ం అదే గోడ ఆసరా కావల్సి వస్తోందినాన్న పడిన బాధ ఏమిటో నాకిప్పుడుతెలిసొస్తోంది ఎందుకనిపిం చిందోతెలియ దు, గోడ ఆసరా లే కుండానే నడవటానికి ప్రయత్నిస్తున్నానుఓరోజు అది చూసి మాఅబ్బాయి పరుగున వచ్చాడు, నా భుజాలుపట్టుకున్నాడు... నాన్నా గోడ ఆసరా లేకుం డా అస్సలునడవొద్దు,పడి పోతవ్అనిమం దలించాడుమనవరాలు వచ్చింది, నీ చేయి నా భుజాల మీ దవేసినడువుతాతాఅంది ప్రేమగా. నా లోదుఃఖంపొం గుకొచ్చింది అసలే తండ్రి నేనే పోగొట్టుకున్నాననే ఫీలింగు, అలాంటి ధోరణి ఏమాత్రం చూపించని నా పిల్లలు నేను ఆ రోజు నాన్న మీద అరవకపోతే ఇంకొన్నాళ్లు బతికేవాడు కదా అనే మనవరాలు మెల్లిగానన్నునడిపించుకు వెళ్లి సోఫాలో కూర్చో బెట్టింది. తన డ్రాయింగ్ బుక్ తీసి చూపించింది. గదిలోని గోడ మీద నాన్న చేతిముద్రలనే ఆమె డ్రా యింగ్ బుక్ లో గీసింది. టీచర్బాగాఅభినందించిందని చెప్పింది పిల్లలు పెద్ద ల్ని ఇలా గౌరవించడం మన సంస్కృతి' అని రాసిందామె ఆ స్కెచ్ మీద. నా గదిలోకి వచ్చి పడుకున్నాను మౌనంగా రోదిస్తున్నానునన్ను వది లి వెళ్లిపోయిన నాన్నను క్షమించమని పదే పదే ప్రార్థిస్తున్నాను. తరువాత మెల్లగా నిద్ర పట్టేసింది ఏ మోతరువాత ఏమైందో నాకు తెలియదు నా ఆ త్మ నాన్న వైపే వేగంగా పయనిస్తున్నట్టే ఉంది.

# నూతన పోలీస్ స్టేషన్ల స్వంత భవనాలకు స్థలాల పరిశీలన







-పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక సమర్పించాలి.

-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గ

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి నియోజకవర్గంలో నూతనంగా మంజూరు చేసిన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా, రూరల్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు సొంత భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఏకకాలంలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్లు మంజూరు చేయడం గర్వకారణమని ఆ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కౌన్సిలర్లు పలు గ్రామాల సర్పంచ్లు పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ విజయరమణ రావు





పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ ప్రాంతంలో శ్రీమయి కన్వెన్షన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ - సర్ పై కాంగ్రెస్ పార్టీ జిల్లా బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల్లో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారులు హరికర వేణు గోపాల్ ఇంచార్జీలతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రామగుండం మేయర్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు బూత్ లెవెల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ బాసర మెస్ సంఘటనపై అధికారుల తీవ్ర ఆగ్రహం

**-విచారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక)



ఆర్జీయూకేటీ బాసర క్యాంపస్‌లోని మెస్ నంబర్ 2 లో ఈ రోజు ఉదయం అల్పాహారం తింటున్న సమయంలో ఓ విద్యార్థి పళ్లెంలో బొద్దింక రావడంపై విశ్వవిద్యాలయ అధికారులు తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, ఆహార నాణ్యత విషయాల్లో ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన వర్సిటీ యంత్రాంగం, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను తేల్చేందుకు తక్షణమే ఒక ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గత కొన్ని నెలలుగా క్యాంపస్‌లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు ఏవీ జరగలేదని, ఈ రోజు ఉదయం అకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటన అటు విద్యార్థులను, ఇటు అధికారులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. క్యాంపస్‌లోని మెస్సుల నిర్వహణకు సంబంధించిన విషయాలపై ఇకనుంచి మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. మెస్సులలో ఆహార భద్రతను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఇప్పటికే ఇందులో విద్యార్థులను కూడా భాగస్వాములను చేశామని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ, మెస్సుల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని వివరించారు. ఈ విచారణ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. క్యాంపస్‌లోని అన్ని మెస్‌లలో ఆహార భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సుమారు 9000మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# రాత్రికి ఇంట్లోనే.. ఉదయానికి కనిపించని వృద్ధురాలు వెంకటమ్మ

**-వృద్ధురాలు అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు... దర్యాప్తు ప్రారంభం**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 14 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలంలోని శేరీలా గ్రామంలో ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన చినిగి వెంకటమ్మ (80) శనివారం రాత్రి తన ఇంటి పక్కనే ఆరుబయట పొరుగువారితో ముచ్చటించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఆమె ఇంటిలోకి వెళ్లి నిద్రించినట్లు పేర్కొన్నారు. అయితే ఆదివారం ఉదయం వెంకటమ్మ తన నివాసంలో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, గ్రామస్తుల సహకారంతో గ్రామ పరిసర ప్రాంతాలు, బంధువుల ఇళ్లు తదితర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన సమయం లో వెంకటమ్మ ఒంటిపై సుమారు రూ.1 లక్ష విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆమె స్వచ్ఛందంగా ఎక్కడికైనా వెళ్లిందా, లేక ఎవరైనా మోసపూరితంగా తీసుకెళ్లారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై వెంకటమ్మ కోడలు లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వృద్ధురాలి ఆచూకీ కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో ఈ ఘటన కలకలం రేపగా, వెంకటమ్మ ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సృష్టిలో అన్నింటికంటే తీయనైనా బంధం స్నేహం




**-52 ఏళ్ల..పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 14.

వారంతా చిన్ననాటి స్నేహితులు. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో, మరికొంత మంది వ్యాపారంలో స్థిరపడ్డారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973--74 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు 52 ఏళ్ల తర్వాత ఆదివారం ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర క్షణాలను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాంరెడ్డి, తిరుపతి రెడ్డి, లకు ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సుమారు 27మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకునీ, ఒకరినొకరు యోగ క్షేమాలు తెలుసుకొని తమ జీవితంలో జరిగిన అనుభవాలను పంచుకున్నారు. చిన్ననాటి స్నేహితులు, మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు వీరేశం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు లక్ష్మీ నర్సింలు కొల్లూరు కిషోర్ బాబు పుప్పల సైదయ్య జైరామ్ జితేంద్ర ప్రసాద్ నిర్మల నాగమణి శైలజ కుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు ఎక్కడ? ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

**-యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల జగన్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 14 (తెలంగాణ పత్రిక):



ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన ప్రమాణాలు పూర్తిగాఅమలు కావడం లేదని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చెలగాట మాడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 2014లో మాసాయిపేట వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదాన్ని అధికారులు, స్కూల్ యాజమాన్యాలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఆ ప్రమాదంలో అమాయక విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను మరువకూడదని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలల బస్సులు సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే రోడ్లపై తిరుగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థుల సామర్థ్యానికి మించి బస్సుల్లో కిక్కిరిసేలా తీసుకెళ్తున్నారని, దీనివల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి స్కూల్ బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండటంతో పాటు వారి గత చరిత్రను కూడా పరిశీలించాలని సూచించారు. అలాగే ప్రతి బస్సులో పాస్ట్ ఎయిడ్ బాక్స్ , ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫైర్ సేఫ్టి వంటి భద్రతా సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక అటెండర్‌ను నియమించాలని, ప్రయాణ సమయంలో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేసి, భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తున్న స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీఏ, విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి, రోడ్లపై బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల జగన్ డిమాండ్ చేశారు.

# పదవి విరమణ ఉద్యోగానికే మాత్రమే సేవకు కాదు



జగిత్యాల జూన్ 14 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే సేవ కాదని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు. కొడిమ్యాల్గ్రామానికి చెందిన ఆర్టీసీలో కశీదక్టర్ గా విధులు నిర్వహించిన భోగ రమేష్ కు ఆదివారం స్థానిక అక్షయ గార్డెన్ లో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన పీఆర్టీయు టీ ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందించాలని కోరారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల మానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆరు నెలల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పి ఇప్పటికి మూడు సంవత్సరాలు గడుస్తున్న సమస్యలపై శ్రద్ధ చూపకపోవడం శోచనీయం అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ హామీ నెరవేరకపోవడం చాలా బాధాకరం అన్నారు. అనంతరం భోగ రమేష్ కశీదక్టర్ గా చేసిన సేవలను కొనియాడి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పాత శ్రీనివాస్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు,రాష్ట్ర కార్యదర్శి జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన దివ్యంగుల జిల్లా ప్రధాన కార్యదర్శిని అభినందించిన మంత్రి జూపల్లి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర పర్యటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు శనివారం నిర్మల్ జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచడి శ్రీహరి రావు గారి అమ్మ నాన్న కూచాడి సత్యమ్మ ప్రకాష్ రావు స్మరక కంటి పరీక్ష కేంద్రం ప్రారంబించేను జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వికలాంగులకు 38 స్కూటీలు మంజూరు చేసెను ఆ స్కూటీపై కాంగ్రెస్ సమావేశాలకు హాజరవుతున్న తాంద్ర గ్రామానికి చెందిన స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ కు మంత్రి అభినందించెను.వైకల్యాన్ని లెక్కచేయకుండా పార్టీ కోసం నిరంతరంగా కృషి చేస్తున్న మీలాంటి వారు అవసరమని తెలిపెను.ఈ కార్యక్రమం లో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచడి శ్రీహరి రావు , రాష్ట్ర యూవజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆల్మస్ ఖాన్,కాల్వ టెంపుల్ చైర్మన్ మహేందర్, సారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది,మార్కెట్ డైరెక్టర్ కొత్త కాపు పోత రెడ్డి,జువ్వడి నరేందర్ రావు, సామ వికాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**-శివాజీ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక)



విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పొన్నం శివాజీ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసినారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆయన అన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం నూతన మార్గదర్శకాలతో జారీచేసిన జీవో-9తో విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఈ జీవో ద్వారా విద్యార్థుల జీవితాలను పెనం మీద నుండి పొయ్యిలోకి నెట్టేసినట్టు అయిందని పేర్కొన్నారు. ఈ పథకం అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వం త్వరగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనాత్మక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మారువేషంలో బంగారం దుకాణంలో చోరీ

-ఒకరి అరెస్ట్.. పరారీలో మరొకరు



తానూర్ :జూన్14 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని తుల్జా భవాని జువెలరీ దుకాణంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు దొంగలు చీరలు కట్టుకుని బస్టాండ్ ప్రాంతంలోని జువెలరీ షాప్ షటర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. దుకాణంలో ఉన్న మూడు తులాల బంగారు ఆభరణాలు, 15 గ్రాముల వెండి నాణేలను అపహరించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గమనించిన దొంగలు విఠలేశ్వర ఆలయం వైపు పరుగులు తీశారు. వారు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై షేక్ జుబేర్ సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టారు. విఠలేశ్వర ఆలయం సమీపంలోని ఓ ఇంటి ఆవరణలో దాక్కున్న దొంగలు అక్కడ ఉన్న ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి జౌలా(బి)మార్గంలో పారిపోయారు. పోలీసులు వెంటాడడంతో జౌలా(బి)శివారులో బైక్‌ను వదిలేసి చేల్లోకి పరుగులు తీశారు. ఈ క్రమంలో ఒక దొంగను పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరొకరు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. అరెస్టు చేసిన నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు ఆభరణాలు, 15 గ్రాముల వెండి నాణేలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. సంఘటన విషయం తెలుసుకున్న ముధోల్ సీఐ రవీందర్ నాయక్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు.

## జనగామ విద్యార్థుల కరాటే ప్రతిభకు నిదర్శనం

-- ఐదుగురు బ్లాక్ బెల్ట్ సాధన



కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2022 సంవత్సరంలో కరాటే శిక్షణలో చేరిన కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంజనగామ గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు నాలుగేళ్ల కఠోర సాధన అనంతరం 2026 జూన్ నెలలో ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్‌ను సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారని కరాటే మాస్టర్ కొండ లక్ష్మీనర్సు, గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. ఆదివారం దోమకొండ గ్రామంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పంపిణీ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్‌లు అందుకున్నారు. జనగామ, దోమకొండ, పెద్దమల్లారెడ్డి, రామాయంపేట, అంచనూర్, సంగమేశ్వర తదితర గ్రామాల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య, మాస్టర్ కొండ లక్ష్మీనర్సు అభినందిస్తూ, కరాటే ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు స్వీయ రక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

**బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ విద్యార్థుల ప్రతిభ**

ఉమ్మడి దోమకొండ మండల స్థాయిలో ఆదివారం నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారు. ఈ పోటీల్లో మంగలి అఖిల్ మరియు డాకూరి ధనుష్ తలా 421 మార్కులు (500కు) సాధించి సంయుక్తంగా రెండవ స్థానం దక్కించుకున్నారు. కేవలం ఒక మార్కు తేడాతో మొదటి స్థానాన్ని కోల్పోవడం విశేషం. అలాగే చాకలి మనోజ్ 412 మార్కులతో 6వ స్థానం, దండుగుల భరత్ 380 మార్కులతో 15వ స్థానం, డాకూరి లిఖిత 371 మార్కులతో 17వ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. విజేత విద్యార్థులను గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల ఫలితాలు:**

డాకూరి ధనుష్ -- 421/500 -- 2వ స్థానం,మంగలి అఖిల్ -- 421/500 -- 2వ స్థానం,చాకలి మనోజ్ -- 412/500 -- 6వ స్థానం దండుగుల భరత్ -- 380/500 -- 15వ స్థానం,డాకూరి లిఖిత -- 371/500 -- 17వ స్థానం, విజేత విద్యార్థులకు అభినందనలు. ఈ వార్తకు శీర్షికగా "బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ విద్యార్థుల సత్తా -- ఇద్దరికి ద్వితీయ స్థానం" అని ఇవ్వవచ్చు. దోమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్‌లు అందుకున్న విద్యార్థులతో గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య, మాస్టర్ కొండ లక్ష్మీనర్సు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా

-"రక్తదానం ప్రాణదానం" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తున్న చింత సుదీర్

జగిత్యాల ప్రతినిధి, జూన్ 14, (తెలంగాణ పత్రిక ):



రక్తం కోసం ఎదురుచూస్తున్న ప్రతి రోగి వెనుక ఒక కుటుంబం ఆశతో ఉంటుంది. అలాంటి ఆపద సమయంలో రక్తదాతగా ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడటం అత్యున్నత మానవ సేవ. ఈ సేవను తన జీవిత ధ్యేయంగా మార్చుకుని వేలాది మందికి ప్రాణాధారంగా నిలుస్తున్నారు జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు చింత సుదీర్. గత అనేక సంవత్సరాలుగా రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ, యువతను స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సహిస్తూ సమాజంలో అవగాహన కల్పిస్తున్నారు. "ఒక యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలదు" అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ వందలాది మంది రక్తదాతలను తయారు చేశారు. స్వయంగా 60 సార్లు రక్తదానం చేసిన చింత సుదీర్, అవసరమైన వారికి రక్తం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఒక ఫోన్ కాల్ వస్తే స్పందిస్తూ రక్తదాతలను సమీకరించి అనేక మంది ప్రాణాలను కాపాడుతున్నారు. ఇప్పటివరకు సుమారు 20 వేల మందికి పైగా రక్తసహాయం అందేలా సమన్వయం చేసి సేవాభావానికి నిదర్శనంగా నిలిచారు. రక్తదానం వల్ల ఎలాంటి నష్టం ఉండదని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన కృషి వల్ల అనేక మంది యువకులు రక్తదాన ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా చింత సుదీర్ మాట్లాడుతూ, "రక్తదానం అనేది కేవలం ఒక దానం కాదు, ఒక మనిషికి పునర్జన్మ ఇచ్చే మహోన్నత సేవ. మనం ఇచ్చే రక్తం మరొకరి జీవితంలో ఆశను నింపుతుంది. ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి. రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటే ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత ఎక్కువ సంఖ్యలో రక్తదానానికి ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటాలని కోరుతున్నాను" అని అన్నారు. చింత సుదీర్ అందిస్తున్న సేవలను గుర్తించి పలు సంస్థలు జాతీయ సేవ రత్న, నంది అవార్డు, మహా మయూర పురస్కారం వంటి గౌరవాలతో సత్కరించాయి. అయినప్పటికీ అవార్డుల కంటే అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడమే తనకు నిజమైన సంతృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చింత సుదీర్ వంటి సేవామూర్తుల సేవలను స్మరించుకోవడం సమాజ బాధ్యత. సేవా భావం, మానవత్వం, అంకితభావం ఉంటే ఒక సాధారణ వ్యక్తి కూడా వేలాది మందికి ప్రాణాధారంగా మారగలడని ఆయన జీవితం నిరూపిస్తోంది

# కాలకూట వి షన్ని కక్కుతున్న కెమికల్పరిశ్రమ

-ఇబ్బందుల పాలవుతున్న ఐదు గ్రామాల ప్రజలు
-ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినపట్టించుకో నీ అధికారులు

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి శివారులో గల కెమికల్ ఫ్యాక్టరీ విషాన్ని చెముతుండడంతో మండలానికి చెందిన కచాపూర్ పెద్ద మల్లారెడ్డి బస్వాపూర్ కంచర్ల గ్రామాలకు చెందిన ప్రజలు ఆ ఫ్యాక్టరీ వదిలే అనారోగ్యాల పాలవుతున్నారు. ఈ విషయమై పలు మార్లు కాచాపూర్ గ్రామంలో ఐక్యంగా ఏర్పడి ఉద్యమం చేపట్టి నెలల పాటు నిరాహార దీక్షలు చేపట్టిన యజమాన్యం స్పందించలేదు ఈ విషయంలో అధికారులు శ్రద్ధ చూపలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కంపెనీలో రెండు రోజుల క్రితం పెద్ద అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు కార్మికులు తీవ్ర గాయాల గురైనట్లు తెలిసింది ఈ విషయాన్ని బయటకు తెలవకుండా యజమాన్యం జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. గాయపడ్డ కార్మికులను ఒకరిని హైదరాబాద్ హాస్పిటల్ ఇంకో ఇరువురిని కామారెడ్డి హాస్పిటల్ చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలుస్తోంది. అభివృద్ధి పేరట గ్రామాలలో వెలుస్తున్న కొన్ని పరిశ్రమలు మానవ మనుగడకే ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ పరిశ్రమ కాలకూట విషయాన్ని వెళ్లగకుతూ మానవ ప్రాణాలకు ముప్పు వాటిల్ల తయారవుతున్నాయి. భావితరాలకు భవిష్యత్తును కాకుండా నిత్యం దగ్గర చేర్చేలా వ్యవహరిస్తున్నాయి అంటూ ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీ బయట పచ్చదనం పరిశుభ్రత అని చెట్లు పెంచి చూపుటప్ చేస్తున్న కంపెనీ లోపట ఎన్ని ప్రమాదాలు జరిగినా బయటకు తెలవకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది తోటి కార్మికులకు సైతం తెలియకుండా యాజమాన్యం వారుజాగ్రత్త పడుతు న్నారు.



కెమికల్ ఫ్యాక్ట రీ అయినందున తర చూ అగ్ని ప్రమాదాలు జరుగుతాయని ఏ ప్రమాదం జరిగి నా బయటకు ఎవరికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఏ విషయం కోసం తెలుసుకోవడానికి విలేకరులు గాని ఎవరు గాని లోనికి ప్రవేశించడానికి అనుమతించడం లేదు గేటు దాటి ఎవరు కార్మికుల తప్ప ఎవరూ లోనికి ప్రవేశం నిషేధించి ఫ్యాక్ట్ యజమాన్యం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కార్మికుల ప్రాణాలతో పాటు ఆయా గ్రామాల ప్రాణాలతో చెలగాటమాడుతుందని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు సైతం ఈ క్షణంలో ఏం జరుగుతుందో అని ప్రాణాలు విపిట్లో పెట్టుకుని భయం భయంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఫ్యాక్టరీ బయట లోపల ఉన్న కార్మికులు పరిస్థితి ఆ విధంగా ఉంటుందని వారు తెలిపారు. ఫ్యాక్టరీ చుట్టు గల ఐదు గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు విస్తారంగా ఉండేవని ఈ ఫ్యాక్టరీ వెలసిన తర్వాత ఫ్యాక్టరీ వెదజల్లే కలుషిత నీరు వాతావరణం పొగలు కల్తీతమై భూగర్భ జలాలు పూర్తిగా నెలలోకి ఇంకిపోయాయని తద్వారా వ్యవసాయ భూములు బీడు భూములుగా మారే పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ఫ్యాక్టరీ మూలంగా గ్రామాలలో ని నీరు సైతం కలుషితమవుతున్నాయని అవి తాగిన వారు మానసిక రోగాలకు గురై అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఫ్యాక్టరీ కలుషిత నీరు వ్యర్థాలు భూమిలో బోరు బావులు లో ఉండి వచ్చే నీరు కలుషితమై వస్తున్నాయని ఆ నీరు కెమికల్ వాసన తో కూడి ఉంటూ రంగు మారి బయటకు వస్తున్నాయని ఆ నీరు దేనికి వాడిన వారు లోని అవయవాలు చెడిపో యితీవ్ర అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రజాప్ర తినిధులు నాయకులు ఆ ఫ్యాక్టరీ గురించి మాట్లాడ్డం లేదు ఫలితంగా ప్రజలు అందరూ దొంగలేనని వ్యంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఓట్లేసి గెలిపించిన తమ నాయకులు తమను నట్టేట ముంచుతూ కంపెనీ యాజమాన్యానికి వంత పాడుతున్నారని మహిళలు పిల్లలు ఆ గ్రామ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీ నుండి కలుషితమైన నీరు వ్యర్థాలు బయటకు పోకు ండా గ్రామాలకు వెళ్లకుండా తగిన చర్యలు తీసు కొని చుట్టుపక్కల ఐదు గ్రామాల ప్రజల ప్రాణాలు కా పాడుటకు జిల్లా రాష్ట్ర అధికారులు యజమాన్యంపై చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు శేషు మృతి బాధాకరం

-బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్

కొత్తగూడెం, జూన్ 13 (తెలంగాణ పత్రిక):

పారిశుద్ధ్య కార్మికుడు గూడూరు శేషు అకాల మరణం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగంపై ఉందని వారు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గాజులరాజం బస్తీకి చెందిన పారిశుద్ధ్య రిక్షా కార్మికుడు గూడూరు శేషు (46) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేషు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా ఎంతో నిబద్ధతతో, అలసట లేకుండా ప్రజా సేవలో పనిచేశారని కొనియాడారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేషు అకాల మరణంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్టీ తరపున, మున్సిపాలిటీ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ పట్టణ నాయకులు మొహమ్మద్ యూసుఫ్, గడ్డం సతీష్ కుమార్, ప్రభాకర్, కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉమెన్ రైట్స్ ఆంటీ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉమెన్ రైట్స్ యాంటీ కార్పొరేషన్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా చైర్మన్గా పాల్వంచ మండలం పార్ది పేటకు చెందిన దేవల రాములు ఎన్నిక కావడంతో దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ రామన్న శాలువాతో సన్మానించారు. ఈ సంవత్సర ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాములు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు అంటే మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా విభేదాలు లేకుండా సంక్రమించే ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ అని వారిని. గౌరవించాలని ఆయన అన్నారు.అందరికీ సమానత్వం అందించేందుకు తాను కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సీతారాం మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు హక్కుల పరిరక్షణే ఆల్ ఇండియా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ లక్ష్యం

**-జర్నలిజం అనేది కేవలం వృత్తి కాదు అది సమాజానికి దిశా నిర్దేశం చేసే బాధ్యత**

కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

"సత్యం -- ధర్మం -- న్యాయం" అనే మూడు మూల సూత్రాలపై మన ప్రయాణాన్ని కొనసాగిస్తోన్నాం . జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి కాదు, అది సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యత. అని ఏ ఐ జే పి ఎఫ్ జిల్లా అధ్యక్షులు గర్దాస్ చంద్ర శేఖర్ అన్నారు.కామారెడ్డి లో కొందరు అర్హులైనవారికి, అలాగే అర్హులు కాని వారికి అక్రెడిటేషన్ కార్డులు ఎలా ఇచ్చారు.అలాంటి జర్నలిస్టుల గౌరవం, హక్కులు, భద్రత, సంక్షేమం కోసం పోరాడటమే మా లక్ష్యం. జిల్లాలో అనేక యూనియన్లు ఉన్నప్పటికీ, జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేకుండా పోరాడే యూనియన్లు చాలా తక్కువ ఉదాహరణకు కామారెడ్డి జర్నలిస్టులకు గత (18) సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉన్నాయి.అప్పటి పూర్తికే తప్ప అందుకే



నిజమైన జర్నలిస్టుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడానికి ముందుకొచ్చింది. బలమైన జర్నలిస్టు శక్తిని నిర్మించడం మన బాధ్యత. జర్నలిస్టు హక్కుల పరిరక్షణే మన ఉద్యమం. అక్రుడిటేషన్ మన హక్క అది రాకుండా కొందరు అడ్డుపడుచున్నారు. జిల్లా లో అక్రుడిటేషన్ రాని జర్నలిస్ట్ లు ఈ రోజే కలువండి.జంతువులు సైతం తమ జాతిని కాపాడుకుంటాయి. కానీ జర్నలిస్ట్ యూనియన్ లని చెప్పుకుంటూ అధికారులకు ఊడిగం చేస్తున్నారు.వారికీ తగిన గుణపాఠం చెప్పాలిసిన సమయం ఆసన్నమైంది.మనను కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుని, దుష్ప్రచారం చేస్తున్నారు.జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలు,ప్లాట్లు,ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డ్స్,అక్రెడిటేషన్ కార్డులు సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది అని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు ఆర్థిక సహాయం

**-కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 14.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట గ్రామానికి చెందిన మెగావత్ రాము సుగుణ దంపతులకు చెందిన మెగావత్ బిందు దీపిక విద్యార్థినిలకు పై చదువు కొరకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ తరుపున 20 వేల రూపాయలు ఆర్థిక సాయం బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్ ఆధ్వర్యంలో విద్యార్థినిల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిందు నిమ్స్ ఆస్పత్రిలో ఫిజియోథెరపీ చదువుతూ, దీపిక ఇండియన్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్నారని వారి చదువులకు సరిపడా ఆర్థిక సాయం అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారి పరిస్థితిని తెలుసుకొని పై చదువుల కొరకు అవసరం నిమిత్తం ఎల్లవేళలా ఆర్థిక సాయం అందజేయుటకు ట్రస్ట్ తరపున ఎల్లవేళలా సాయ సహకారం ఉంటాయని



భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర రవి నాయక్ ట్రస్టు సభ్యులు తరుణ్ సాయి తేజ బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్ ఆలపాటి హరికృష్ణ సాయికుమార్ గౌడ్ వెంకటేష్ రవికుమార్ నాగరాజు జిల్లా సేవలల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్ తారాసింగ్ రామ్ కిషన్ మోహన్ రమేష్ హన్మండ్లు బాధ్య నాయక్ సురేష్ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బూత్ స్థాయిలో బలం పెంచాలి





**-కొలుకొండలో SIR, సభ్యత్వ నమోదు శిక్షణ తరగతులు**

**-పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎర్రబెల్లి, దేశపతి శ్రీనివాస్, పల్లా రాజేశ్వర్ రెడ్డి**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి నియోజకవర్గంలోని కొలుకొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) మరియు సభ్యత్వ నమోదు శిక్షణ తరగతులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి యంత్రాంగం బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై నాయకులు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.

**కేసీఆర్ పాలనలో చారిత్రాత్మక అభివృద్ధి : ఎర్రబెల్లి**

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, రైతు బీమా ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత, 24 గంటల ఉచిత విద్యుత్‌తో వ్యవసాయ రంగానికి స్థిరత్వం కల్పించామని పేర్కొన్నారు. ఈ పథకాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని, ఆ అభివృద్ధి ఫలితాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.

**పాలకుర్తి ఉద్యమాల గడ్డ : దేశపతి**

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ... పాలకుర్తి ప్రాంతం ఉద్యమాల చరిత్రకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. బూత్ స్థాయి బలమే పార్టీ విజయానికి పునాది అని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

**కాంగ్రెస్ హామీలపై విమర్శలు**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో గ్రామీణ మౌలిక వసతులు, రైతు సంక్షేమం, విద్యుత్ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని పిలుపునిచ్చారు.

**సభ్యత్వ నమోదు ఉద్యమంలా సాగాలి**

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరే ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళల భాగస్వామ్యం పెరిగితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**-145 మంది రోగులకు పరీక్షలు**

**-కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ , నెఫ్రో తదితర విభాగాల్లో సేవలు**

**-సింగరేణి సంస్థ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 14

డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా ఆదివారం నాడు మెడికోవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైద్రాబాద్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి/ నేఫ్రోలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు.ఈ సందర్భంగా సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో





ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించు కుంటున్నామని, కావున ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 145 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల సంఖ్య కార్డియాలజీ : 48 న్యూరాలజీ:44 యూరాలజీ: 12 నెఫ్రాలజీ: 22 గ్యాస్ట్రో ఎంట్రాలజీ :19 మొత్తం - 145 మంది అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు లో డివై.సిఎంఓ కే.నాగరాజు, హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మండలం గుర్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రజా గాయకుడు పంజల బుచ్చిరాములు కుమార్తెలు హిమబిందు, రిహ గౌడ్‌ల నూతన పుష్పలంకరణ వేడుక ఆదివారం తొర్రూరులోని కళ్యాణలక్ష్మి గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆమె భర్త రాజరామోహన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించిన అతిథులు, హిమబిందు మరియు రిహ గౌడ్‌లు విద్య, సంస్కృతి తదితర రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెట్రోల్ ట్యాంకర్ ఢీకొని యువకుడు మృతి

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అన్నారం రోడ్డులోని భద్రకాళి ఆలయం సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో గుర్తూరు గ్రామానికి చెందిన జడల నవీన్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ నెల్లికుదురు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కాంట్రాక్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సెలవు కావడంతో కుటుంబ సభ్యులతో గడిపేందుకు తొర్రూరుకు వచ్చిన ఆయన చేపలు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన పెట్రోల్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నవీన్ తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న నవీన్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పి ఉండేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలనికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన పెట్రోల్ ట్యాంకర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తోట మహేందర్ రెడ్డి తెలిపారు. అక్కడికి వచ్చిన యువతకు బైక్ మీద వెళ్ళేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించి ఉంటే మృతుడు బ్రతికి ఉండేవాడు కదా అని అక్కడ ఉన్న స్థానికులను హెచ్చరించారు.

## సంచార జాతుల జాబితాలో చేర్చడంతో మరిన్ని అవకాశాలు

**– పూసల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తుపాకుల దుర్గేశం**

నంగునూరు, జూన్ 14(తెలంగాణ పత్రిక):



సంచార జాతుల జాబితాలో చేర్చడం ద్వారా విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో పూసల సామాజిక వర్గానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పూసల సంఘం అధ్యక్షుడు తుపాకుల దుర్గేశం ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పూసల సామాజిక వర్గాన్ని సంచార జాతుల జాబితాలో చేర్చి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-10 పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పూసల సామాజిక వర్గం సమస్యలను గుర్తించి జీవో జారీ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మండల పూసల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నంగునూరు మండలంలోని పూసల సామాజిక వర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొల్హారి గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13 (తెలంగాణ పత్రిక)



గుడిహత్నూర్: ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఆదిలాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు శ్రీ డీకే ఆనంద్ రావు గారికి శుభాకాంక్షలు తెలియజేసిన మల్యాల కరుణాకర్, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందే వరకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేడు మణుగూరులో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం : పగడాల సతీష్ రెడ్డి



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 14.

భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు నిర్వహించనున్నట్లు పినపాక మండల మాజీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి తెలిపారు. ఆదివారం బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15న ఉదయం 9:00 గంటలకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు ఈ నియోజకవర్గ స్థాయి సమావేశం జరగనుందన్నారు . పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పినపాక ఎస్సీ బాలుర వసతి గృహంలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం : అధికారి సతీష్

**-3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు,ఉచిత వసతి, భోజన సౌకర్యాలు.**

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 14.

పినపాక మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో నూతన విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైందని వసతి గృహ సంక్షేమ అధికారి సతీష్ ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే బాలురందరూ ఈ వసతి గృహంలో చేరడానికి అర్హులని స్పష్టం చేశారు. ఇక్కడ చేరిన విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారంతో కూడిన భోజనం, సురక్షితమైన తాగునీరు, ఉచిత వసతి కల్పించబడుతుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు.విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి,4 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు,కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాఠశాల బోనఫైడ్ / స్టడీ సర్టిఫికేట్ తో సంప్రదించాలని కోరారు.ప్రవేశాలు పరిమితంగానే ఉన్నందున, ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలతో మరియు అవసరమైన సర్టిఫికేట్లతో సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కొరకు కార్యాలయ వేళల్లో 9492101442 ను సంప్రదించాలని కోరారు.

# కొండంరాజుపల్లిలో ఐదు నెమళ్ల మృతి

నంగునూరు, జూన్ 14(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామ శివారులో జాతీయ పక్షులు మృతి చెందాయి. గ్రామంలోని ఏనుగు రాళ్ల సమీపంలో ఐదు నెమళ్ళు అనుమానాస్పద స్థితిలో చనిపోయాయి. ఒకేచోట ఐదు జాతీయ పక్షులు మృతి చెందడంతో స్థానికంగా కలకలం సృష్టించింది. నెమళ్ళు చనిపోయిన విషయాన్ని ఆదివారం గుర్తించిన కొండంరాజుపల్లి గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తుల సమాచారం మేరకు అటవీ శాఖకు చెందిన సిద్దిపేట డిప్యూటీ రేంజ్ అధికారి జె.పద్మ, ఫారెస్ట్ బీట్ అధికారి (ఎఫ్‌బీఓ) ఎస్.రవి కిరణ్‌తో పాటు అటవీ



శాఖ సిబ్బంది ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. నెమళ్లు మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించారు. చనిపోయిన నెమళ్ళను పరిశీలించి వివరాలు సేకరించారు. నెమళ్లు విష పూరిత ఆహారం తీసుకోవడం వల్ల మృతి చెందాయా? ఏదైనా వ్యాధి వల్ల చని పోయాయా? లేక ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణాల్లో అధికారులు విచారణ చేపట్టారు. మృతి చెందిన నెమళ్ళకు పోస్టుమార్టం నిర్వహించారు. నమూనాలను పరీక్షలకు పంపించారు. నమూనా పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత నెమళ్ళ మృతికి గల కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకేసారి ఐదు నెమళ్లు మృతి చెందడం వన్యప్రాణి ప్రేమికులను, గ్రామస్థులను ఆందోళనకు గురిచేసింది. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. నివేదిక ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

## రాష్ట్రస్థాయిలోనే కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘానికి ప్రత్యేక గుర్తింపు సాధించాం







**-భావి తరాలకు మార్గదర్శకులుగా నిలిచే విధంగా బైలా రూపొందించాం!!**

**-జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిగాధ లక్ష్మీ నరసింహులు**

కామారెడ్డి ,జూన్14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రస్థాయిలోనే కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘానికి ఉన్నతమైన గుర్తింపు సాధించడం. రాష్ట్రస్థాయిలో తెలంగాణ పద్మశాలి సంఘం ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమిక పోషించడం జరిగిందనిజిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు సిరిగాధ లక్ష్మీ నరసయ్య అన్నారు. ఆదివారం కామారెడ్డి ఇ ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని 25 మండలాల నుండి నలుమూలల నుండి విచ్చేసిన పద్మశాలి కుల బాంధవుల ఉద్దేశించి ప్రసంగించారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లా నుండి కామారెడ్డి జిల్లా గా ఏర్పడిన అనంతరం జిల్లా పద్మశాలి సంఘం బాధ్యతలు చేపట్టిన నాడు సంఘంలో ఒక్క రూపాయి కూడా లేదని అలాంటి సంఘానికి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి నేడు ప్రతి గ్రామంలో మండలంలో పద్మశాలి సంఘం కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా సంఘం పారదర్శకంగా ఉండేందుకు బైలాను రూపొందించడం జరిగిందని చెప్పారు. 4 లక్షల 25 వేల రూపాయలు సంఘం భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. 835 మంది సంఘ సభ్యులతో జిల్లా సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రసంగంలో అన్నారు. 3 సంవత్సరాల ఆరు నెలల కాలంలో చేపట్టిన సంఘంలోని సంస్కరణలు అభివృద్ధి కార్యక్రమాలను సంఘాన్ని ఏకతాటిపై నడపడం అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో సంఘం ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో చెప్పుకోదగ్గ కార్యక్రమాలను కార్యవర్గం సహకారంతో ముందుకు సాగడం జరిగిందని వివరించారు. భావితరాలకు ఆదర్శప్రాయమైన మార్గదర్శకాలను రూపొందించడం జరిగిందని భద్రత కోసం పెన్ డ్రైవ్ లో వేసి భద్రపరచడం రాష్ట్ర పద్మశాలి సంఘం లో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి వర్గానికి చెందిన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని శాలువాతో సన్మానించి మెమొంటో ద్వారా సత్కరించడం జరిగింది. జిల్లా సంఘం ఎన్నికలను సంఘ నాయకులు న్యాయవాది జగన్నాథం నిర్వహించాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య తన నివేదికను చదివి వినిపించారు. అలాగే సంఘం కోశాధికారి సబ్బనిధర్మపురి దాతల వివరాలను సంఘ సభ్యులను పేర్కొనడం వల్ల సంఘానికి వచ్చిన డబ్బు వివరాలను రసీదులతో సహా వివరించారు. రాష్ట్రంలోనే కామారెడ్డి పద్మశాలి సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షుని ఎంపిక కామారెడ్డి జిల్లాకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కలిసి మన ఐక్యతను చాటుదామని దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య అన్నారు. భారతదేశానికి స్వతంత్రం సందర్భంగా జరిగిన పోరాటంలో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి జరిగిన ఉద్యమాల్లో పద్మశాలీల పోరాటశీ రావలసిన వాటా గురించి ప్రముఖ న్యాయవాది క్యాతం సిద్ధిరాములు వివరించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు వేయ్యి మంది పద్మశాలి కుల బాంధవులు హాజరయ్యారు. బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్, రామ్ చందర్, రాష్ట్ర లెక్చరర్ సంఘం అధ్యక్షుడు కాముని సుదర్శన్, కాలభైరవ స్వామి దేవాలయం అధ్యక్షుడు చింతల శంకర్, మాజీ అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్, గోవర్ధన్ సబ్బని కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగి పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేయాలి

**--ఆల్ ఇండియా దళిత సంఘాల నాయకులు డిమాండ్**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 14 ( తెలంగాణ పత్రిక )

జూలపల్లి మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి, దళిత ఉద్యోగి అనంతుల అచ్చయ్యపై జరిగిన దాడినిఆల్ ఇండియా దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి పాల్పడిన బీజేపీ జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి తన విధులు నిర్వహిస్తున్న సమయంలో అడ్డుకోవడమే కాకుండా దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న వ్యక్తి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి ఘటనలను ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. జిల్లాలో గత కొంతకాలంగా ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల రక్షణకు ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక



చట్టాలను కచ్చితంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతుందని ఆరోపించారు. బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, నిందితుడిని చట్టపరంగా శిక్షించే వరకు వెనక్కి తగ్గబోమని ఆల్ సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి బాధితుడికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అల్ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య, మాలమహానాడు జిల్లా అ్యధ్యక్షులు పాటకుల మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, సీనియర్ నాయకులు బోపెల్లి మమేష్, దొడ్డెబాపు, ఎరవెల్లి సురేందర్‌రాజు,జిల్లెల ప్రశాంత్, పోతుల ప్రవీణ్, మోదుంపల్లి స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

**-ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శిజిల్లాల ప్రశాంత్.**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ( తెలంగాణ పత్రిక )

ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా 98 వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, చేగువేరా జీవితము పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.




సామాజిక అసమానతలు, పేదరికం, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన జీవితాంతం పోరాడారని, క్యూబా విప్లవంలో కీలక పాత్ర పోషించి ప్రపంచవ్యాప్తంగా యువతకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. చేగువేరా తన వ్యక్తిగత సుఖసౌకర్యాలను వదిలిపెట్టి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన మహానుభావుడని, ఆయన ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. విద్య, ఉపాధి, సమానత్వం కోసం విద్యార్థులు చైతన్యంతో ముందుకు రావాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఏఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు గంప నరేష్, సాయి చరణ్, మారుతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గడ్డం పురుషోత్తం రెడ్డి

మాడ్గులపల్లి //నల్గొండ //జూన్ 14:(తెలంగాణ పత్రిక):-
మండలంలోని కుక్కడం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నల్లగంతుల సైదులు, బొంగరాల సైదులు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మాడ్గులపల్లి మండల యంగ్ డైనమిక్ లీడర్ గడ్డం పురుషోత్తం రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, చెరో రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే బొంగరాల సైదులు కుమార్తెల విద్యాభ్యాసం విషయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల చదువుకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.



# సుబ్బారావు చిత్రపటానికి ఘన నివాళులు...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 14:(తెలంగాణ పత్రిక):-
మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు నిర్వహించిన ప్రముఖ సామాజిక సేవకుడు, మానవ హక్కుల ఉద్యమకారుడు దివంగత అలుపెరగని మానవ హక్కుల బాటసారి పొన్నూరు సుబ్బారావు సార్ సంస్మరణ సభకు మిర్యాలగూడ ఎమ్మెల్యే లిబత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సుబ్బారావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ఆయన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక బాధ్యత, ప్రజాసేవ పట్ల నిబద్ధత వంటి విలువలను యువత అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల సేవలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సుబ్బారావు సేవలను స్మరించుకున్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరణకు సిద్ధం చేయాలి... మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 14:(తెలంగాణ పత్రిక):-
మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ నందు ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేసిన శ్రీ ఆభయాంజనేయ స్వామి వారి విగ్రహం గత కొన్ని నెలలుగా ఆవిష్కరణ చేయకుండా, కళ్ళకు గంతలు కట్టి ఉండడంతో, శుభకరం కాదని పలువురి పండితుల.పెద్దల, ప్రముఖుల సూచనల మేరకు..మున్సిపాలిటీ కౌన్సిలర్ల ఆమోదం తో కౌన్సిలర్లు తో కలిసి పరిసరాలు సందర్శించిన.మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిత్వరలో మిర్యాలగూడ నియోజకవర్గం కుల సంఘాలు, అఖిల పక్షాల అభిప్రాయాలు సేకరించి,విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విగ్రహ ఆవిష్కరణ చేసేందుకు సన్నాహాలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకోబోతునట్టు తెలిపారు. అలాగే పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు ప్రమాధకరంగా మారిన వై జంక్షన్ నందు నిర్మించిన వెల్కమ్ ఫౌంటైన్ వెడల్పును కుదించి మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నాలు చేస్తునట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2001-2002 బ్యాచ్

ఖమ్మం రూరల్ ప్రతినిధి జూన్ 14(తెలంగాణ పత్రిక):-
:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కామంచికల్‌లో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 24 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఐఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు , జి. రామమూర్తి , ఎం. అనంతరాములు , ఎం.డి. ఉమర్ , టి. వీరయ్య , ఎం.డి. షమీమ్ తలత్ , టి. బుచ్చిబాబు , పి. ప్రసూన , ఎం. రోహిణి , వై. ప్రేమలత , ఎ. రమాదేవి లను పూలతో ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల ముకాముఖి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా 2001-2002 బ్యాచ్ నుండి పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన బొడా రమేష్ ప్రస్తుతం వరంగల్‌లో ఐటీ సీఐగా విధులు నిర్వహిస్తున్నారని, అలాగే యాట, రంగారావు, మలోత్ రమేష్, భూక్య ఉపేందర్ పోలీసు శాఖలో,మేకల సైదులు ఆర్మీ డిపార్ట్మెంట్ లో,భూక్యా వీరన్న దీఎజూా ఢిల్లీలో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాగి సత్యనారాయణ, అంబేద్కర్, పుల్లారావు, కొప్పెర సత్యనారాయణ, నామాల నాగరాజు, షేక్ జానీ, అంతోటి వెంకటేష్ తదితరులు ప్రైవేట్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి బ్యాచ్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చారని,మగవారికేమి తాక్కువ ఎమ్ కావంటూ,ఆడపిల్లలు స్వంత వ్యాపారంలో ఎదిగి న వారిలో కల్యాణి,పద్మజ,జ్యోతి,విప్రో లో సుజాత,కొందరు వ్యవసాయ రంగంలో ఎదిగిన వారు కూడా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా 2001-2002 బ్యాచ్ విద్యార్థులు, విద్యార్థినులే స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని నిర్వహించడం విశేషం. వివిధ జిల్లాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థినులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. మధ్యాహ్న భోజనానంతరం ఉపాధ్యాయుల సన్మానం, మాటామంతీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టీ బ్రేక్ తర్వాత అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాల రోజుల సరదా జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. తదనంతరం వినోద కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం కార్యక్రమాన్ని ముగించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ అందరి హృదయాలలో చిరస్మరణీయ జ్ఞాపకంగా నిలిచింది.



# క్యాన్సర్‌తో తీవ్ర ఇబ్బందుల్లో బూరుగుపల్లి మహిళ ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

-గత సంవత్సర కాలంగా మంచానికే పరిమితం.. వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి లత క్యాన్సర్ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సర కాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమై, వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఎన్నో అవస్థలు పడుతున్నారు.రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి చెందిన లత కుటుంబం ప్రస్తుతం వైద్య ఖర్చులకు డబ్బులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. గత ఆరు నెలలుగా క్యాన్సర్ చికిత్స నిమిత్తం వరంగల్‌కు వెళ్లి వస్తూ ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. లత దయనీయ పరిస్థితిని చూసి దాతలు, గ్రామస్తులు, మానవతావాదులు తమకు తోచిన సహాయం అందించాలని కోరుతున్నారు.ఆర్థిక సహాయం చేయదలచిన వారు ఆమె కుమారుడు తాళ్లపల్లి గణేష్ ఫోన్‌పే నంబర్ 96766 96049 కు పంపించవచ్చు. వ్యక్తిగతంగా కూడా వారి ఇంటికి వెళ్లి సహాయం అందించవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రగతి సింగిడి -- జనంతో మాట పల్లె బాట లో పాల్గొన్న ఎమ్మెల్యే

-సీత్యా తండా గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 14:(తెలంగాణ పత్రిక):-
మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ప్రగతి సింగిడి జనంతో మాట పల్లె బాట నూతన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాడ్గులపల్లి మండలంలోని సీత్యా తండా గ్రామంలో పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే నిన్న రాత్రి గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామంలోనే పల్లె నిద్రలి చేసి ప్రజలతో మమేకమయ్యారు. ఈరోజు ఉదయం సంబంధిత శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రతి వీధిలో తిరుగుతూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమర్పించిన పలు సమస్యలు, అభ్యర్థనలను స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని అత్యవసరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఓ , ఎంపీడీఓ, ఎఈ, పంచాయతీ రాజ్ సెక్రెటరీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఆయుష్ మంత్రిత్వ శాఖ యోగా గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంపై అవగాహన




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 14, తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 సందర్భంగా నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా, ఆదివారం రోజున ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసే ఉద్దేశంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ ఆరోగ్య మందిరి యునాని డిస్పెన్సరీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు బి. శ్రీనివాస్, టి. స్వప్న యోగా ప్రాముఖ్యతను వివరించి, గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నస్రిన్ మేడం, డీపీఎం తిరుపతి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగు చర్యలు చేపట్టాలి


-రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచనలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ జూన్ 14

జిల్లా రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జూన్ 8వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించడంతో రానున్న రోజుల్లో సాధారణం నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాధార పంటల సాగుకు అనుకూల పరిస్థితులు నెలకొన్నందున రైతులు పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, మినుము, ఆముదం వంటి పంటల సాగుకు సిద్ధం కావాలని సూచించారు. విత్తనాల ఎంపికలో ధృవీకరించబడిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. పొలాల్లో అధిక తేమ లేకుండా నీరు నిల్వ కాకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, నేలలో తగిన తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కృష్ణా జిల్లాలో సాధారణం కంటే తక్కువ, ములుగు జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు మరియు ఇతర నీటి వనరులను శుభ్రపరచి వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని, పశువులను కూడా అక్కడ ఉంచరాదని రైతులకు హెచ్చరించారు. రుశనగ, సోయాబీన్, జొన్న, పెసర, కంది, మినుము వంటి పంటల విత్తనాలను విత్తే ముందు శాస్త్రీయ పద్ధతిలో విత్తన శుద్ధి చేయడం ద్వారా ప్రారంభ దశలో వచ్చే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వరి నారుమళ్ల కోసం నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048) వంటి అధిక దిగుబడి రకాలను వినియోగించాలని సూచించారు. వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని సాగు పనులు చేపట్టాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు విజ్ఞప్తి చేశారు.

## ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవాలకు రూ.15 వేల విరాళం

నంగునూరు,జూన్ 14(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాల కోసం నంగునూరుకు చెందిన ఉపాధ్యాయుడు గోటూరి శ్రీనివాస రెడ్డి రూ.15 వేల విరాళం అందించారు. ఈ మేరకు ఆదివారం ఈ డబ్బులను ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంత రెడ్డికి అందజేశారు. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించి ఇటీవల భక్తులు, దాతల సహకారంతో దేవాలయ విస్తరణలో భాగంగా పునర్నిర్మించారు. పునర్నిర్మించిన ఆలయంలో గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ నెలలో ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ ఉత్సవాలకు తన వంతు సహాయంగా రూ.15వేల విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షునికి అందించారు. ఆలయ కమిటీ తరపున శ్రీనివాసరెడ్డికి మెతుకు హనుమంత రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## వర్షంలోనూ విధుల్లో విద్యుత్ సిబ్బంది.. గుర్తింపు మాత్రం కరువు

-రాత్రంతా పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమైన సిబ్బంది

మేడ్చల్, జూన్ 14 (తెలంగాణ పత్రిక):-



రాత్రి కురిసిన భారీ వర్షం మేడ్చల్ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెట్టగా, అదే సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అంకితభావం మరోసారి వెలుగులోకి వచ్చింది. వర్షం కారణంగా పలుచోట్ల చెట్లు విరిగిపడి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరా నిలిచిపోయింది. అనేక కాలనీలు చీకట్లో మునిగిపోగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ శాఖ సిబ్బంది మాత్రం విశ్రాంతిని పక్కనపెట్టి రాత్రి నుంచే రంగంలోకి దిగారు. కురుస్తున్న వర్షాన్ని, చీకటిని, ప్రమాదాలను లెక్కచేయకుండా దెబ్బతిన్న విద్యుత్ లైన్లను మరమ్మతు చేస్తూ, చెట్లను తొలగిస్తూ సరఫరా పునరుద్ధరణ కోసం శ్రమించారు. ప్రజలకు త్వరితగతిన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో గంటల తరబడి కష్టపడి పనిచేశారు. విద్యుత్ సిబ్బంది చేసే పని సాధారణమైనది కాదు. విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల మధ్య పనిచేయడం ఎప్పుడూ ప్రమాదకరమే. వర్షాకాలంలో ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను తగ్గించాలనే బాధ్యతతో వారు తమ విధులను నిర్వర్తిస్తుంటారు. కుటుంబాలకు దూరంగా, విశ్రాంతి లేకుండా, అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేసే ఈ సిబ్బంది సేవలు నిజంగా ప్రశంసనీయమైనవి. అయితే వారి కృషికి తగిన గుర్తింపు దక్కడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు మాత్రమే వారి అవసరం గుర్తుకు వస్తుందని, సమస్య పరిష్కారమైన తర్వాత వారి సేవలను చాలామంది మరిచిపోతారని స్థానికులు అంటున్నారు. ప్రజలకు వెలుగులు అందించేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న విద్యుత్ కార్మికుల సేవలను గుర్తించి అభినందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, తుఫానుల సమయంలో ప్రజల జీవితాలు సజావుగా కొనసాగేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది చేస్తున్న సేవలు అమూల్యమైనవి. అలాంటి ఉద్యోగులకు తగిన భద్రతా పరికరాలు, ప్రోత్సాహకాలు, సామాజిక గుర్తింపు కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత కూడా. ప్రజల ఇళ్లలో వెలుగులు నింపే ఈ నిశ్శబ్ద సేవకుల కృషికి గుర్తింపు లభించినప్పుడే వారి సేవలకు నిజమైన గౌరవం దక్కినట్టవుతుంది.

## మేడ్చల్‌లో వీధి కుక్కల బెడద.. భయాందోళనలో ప్రజలు

-చిన్నారుల భద్రతపై పెరుగుతున్న ఆందోళన కుక్క దాడిలో ఆరేళ్ల బాలికకు గాయాలు అధికారుల చర్యలపై ప్రశ్నలు

మేడ్చల్, జూన్ 14(తెలంగాణ పత్రిక):-





మేడ్చల్ పట్టణంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇటీవల బాలాజీ నగర్ రోడ్డు నెం. 8లో ఆడుకుంటున్న ఆరేళ్ల చిన్నారి అక్షరపై వీధి కుక్క దాడి చేయడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనలో చిన్నారితో పాటు మరో ఇద్దరు గాయపడినట్లు సమాచారం. దీంతో వీధి కుక్కల నియంత్రణపై అధికారుల చర్యలు ఎంతవరకు ఫలిస్తున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాలనీల్లో పెరుగుతున్న కుక్కల సంఖ్య మేడ్చల్ పట్టణంలోని అనేక కాలనీల్లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఖాళీ ప్రదేశాలు, చెత్త కుప్పలు, కాలనీల వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, సాయంత్రం వేళల్లో బయటకు వచ్చే చిన్నారులు, వృద్ధులు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**చిన్నారులపై పెరుగుతున్న ముప్పు**

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న కుక్కల దాడుల ఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయి. అలాంటి సమయంలో మేడ్చల్‌లో జరిగిన తాజా ఘటన తల్లిదండ్రుల్లో మరింత ఆందోళన పెంచింది. పిల్లలను బయట ఆడుకోవడానికి పంపాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు వేసవి సెలవులు, మరోవైపు పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో చిన్నారుల భద్రత ప్రధాన అంశంగా మారింది. జంతు సంక్షేమం ప్రజా భద్రత మధ్య సమతుల్యత అవసరం వీధి కుక్కల సమస్యను కేవలం తరలింపు చర్యలతో పరిష్కరించడం సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జంతు సంక్షేమ నిబంధనలను పాటిస్తూ స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మాత్రమే కుక్కల జనాభాను నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. అదే సమయంలో ప్రజల భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రజల డిమాండ్లు స్థానికులు పలు డిమాండ్లు ముందుకు తెస్తున్నారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలి. రేబీస్ వ్యాక్సినేషన్‌ను విస్తృతంగా చేపట్టాలి. కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి.

**చెత్త నిర్వహణ వ్యవస్థను మెరుగుపరచాలి.**

అత్యవసర ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. అధికారుల స్పందన కోసం ఎదురుచూపు మేడ్చల్‌లో వీధి కుక్కల బెడదపై ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని స్థానికులు అంటున్నారు. చిన్నారుల భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు ఎంత త్వరగా స్పందిస్తారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీధి కుక్కల సమస్య ఇప్పుడు కేవలం జంతు నియంత్రణ అంశం మాత్రమే కాదు.. ప్రజల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన సామాజిక సమస్యగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## అధిక అమావాస్య సందర్భంగా మేడ్చల్ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

మేడ్చల్, జూన్ 14(తెలంగాణ పత్రిక):-



అధిక అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖుల సూచనలు, సంప్రదాయాల మేరకు ఆదివారం ఉదయం మేడ్చల్ రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధూప, దీప, నైవేద్యాలతో పాటు సాంప్రదాయబద్ధంగా కల్లు సాకలు సమర్పించి అమ్మవార్ల ఆశీర్వాదాలను కోరుకున్నారు. మేడ్చల్ గ్రామ దేవతలైన శైలేంద్ర మాతా (బొడ్రాయి), శ్రీ గడి మైసమ్మ, పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న కట్ట మైసమ్మ, ఎల్లమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి, రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ నల్ల పోచమ్మ తల్లితో పాటు ఇతర దేవాలయాల్లోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు, మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థిస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సాకరబోయిన వెంకటేష్, నర్సింగ్, చంద్రం, కుమ్మరి సత్తయ్య, పాండుతో పాటు మేడ్చల్ బొడ్రాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

## ట్రాఫిక్ రహిత పట్టణంగా మార్చడమే లక్ష్యం

-డీ.ఎస్పీ సైదా

తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) జూన్ 14,



ఆదివారం జరిగిన డీఎస్పీ సైదా గారు నిర్వహించిన సమావేశంలో సీఐ శివలింగం గారు మరియు జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ లవకుమార్ గారు, మున్సిపల్ ఛైర్మన్,మున్సిపల్ కమిషనర్ గారు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో డిఎస్పీ గారు రహదారి భద్రత, పోలీసు మరియు పురపాలక అధికారుల బాధ్యత గురించి మరియు ట్రాఫిక్ నిర్వహణ మరియు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి మాట్లాడుతూ, జహీరాబాద్‌ను ట్రాఫిక్ రహిత పట్టణంగా మార్చడానికి అందరూ కలిసి నిర్వర్తించాల్సిన బాధ్యత మరియు పరస్పర సహకారం గురించి మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా యువత మద్యం మత్తులో డ్రైవింగ్ చేయకూడదు అని,మైనర్ పిల్లలు బైక్ డ్రైవింగ్స్ చేయొద్దని అలాంటి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని తెలియ చేస్తూ,సమాజంలో ప్రజలందరూ బాధ్యతయుతంగా ఉండాలని అన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143